


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 189 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 18 ఆదివారం ఆగస్టు 2024 పేజీలు: 14 వెల: రూ. 6/-

# నిరసన జ్వాలలు

**కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటన**

**దేశవ్యాప్తంగా వైద్య సేవలు బంద్**

కోల్‌కతాలో వైద్యురాలిపై దారుణంగా అత్యాచారం, హత్య సంఘటనలపై దేశ వ్యాప్తంగా నిరసన జ్వాలలు గత కొన్ని రోజులుగా కమ్ముకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) శనివారం దేశ వ్యాప్త సమ్మెకు పిలుపు ఇచ్చింది. దీంతో శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు సమ్మె పాటించారు.

2



# సమ్మె విరమించండి

**కమిటీ ఏర్పాటు చేస్తాం: కేంద్రం**

కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచారానికి నిరసనగా దేశ వ్యాప్తంగా నిరసన సాగిస్తున్న వైద్యులు తక్షణం సమ్మె నిలిపివేయాలని కేంద్రం సూచించింది. వైద్యుల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రకటన చేసింది.

2

## తెలంగాణలో....

# స్పోర్ట్స్ యూనివర్సిటీ

**ఒలింపిక్స్ స్థాయి ప్రమాణాలతో స్పోర్ట్స్ అకాడమీలు**

**అథ్లెట్లకు శిక్షణలో కొరియన్ స్పోర్ట్స్ యూనివర్శిటీ సహకారం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాలోచనలు**



హైదరాబాద్ ఆగస్టు 17: హైదరాబాద్ లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తోన్న ఫ్యూచర్ సిటీ(ఫోర్త్ సిటీ)లో నిర్మించే స్పోర్ట్స్ హబ్ లో దీన్ని ఏర్పాటు చేస్తారు. దాదాపు 12 వివిధ క్రీడల అకాడమీలను ఇందులో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటిలో అంతర్జాతీయ స్థాయి అధునాతన మౌలిక సదుపాయాలు ఉంటాయి. ఈ స్పోర్ట్స్ హబ్ లో స్పోర్ట్స్ సైన్స్ సెంటర్, స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్ కూడా అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తారు. కొత్త గా స్థాపించిన స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీకి "యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ" అనే పేరు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి అనువైన స్థలంగా ప్రస్తుతం హకీంపేటలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్ లేదా గచ్చిబౌలిలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను పరిశీలిస్తున్నారు. సదరు క్యాంపస్ ను ఒలింపిక్స్ స్థాయి అంతర్జాతీయ ప్రమాణాలుండేలా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇటీవల దక్షిణ కొరియా పర్యటనలో కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్శిటీని సందర్శించారు. ఇది ప్రపంచంలోనే పేరొందిన స్పోర్ట్స్ యూనివర్సిటీ గా ప్రత్యేకత చాటుకుంది. ఇటీవల ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా మొత్తం 32 పతకాలు గెలుచుకోగా, అందులో 16 పతకాలు కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందిన అథ్లెట్లు సాధించినవే కావడం గమనార్హం. ఈ యూనివర్సిటీలో శిక్షణ పొంది, పారిస్ ఒలింపిక్స్‌లో

మిగతా 2లో

'మార్గదర్శి' డిపాజిట్ల సేకరణ

# చట్టవిరుద్ధం

**హైకోర్టులో ఆర్బీఐ కౌంటర్**

ప్రజల నుంచి మార్గదర్శి చిట్ ఫండ్స్ కంపెనీ చట్టవిరుద్ధంగా డిపాజిట్లను సేకరించిందని హైకోర్టులో ఆర్బీఐ కౌంటర్ దాఖలు చేసింది. తమ సంస్థపై 2008లో నాటి ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ వేసిన వ్యాజ్యాన్ని కొట్టివేయాలని కోరుతూ మార్గదర్శి అధినేత రామోజీరావు, ఫైనాన్సియర్లు గతంలో పిటిషన్లు దాఖలు చేశారు.




2

# మంత్రి జూపల్లి కారుపై రాళ్లతో దాడి

**డౌన్ డౌన్ జూపల్లి**

**అంటూ గద్వాల కాంగ్రెస్ కార్యకర్తల నిరసన**

2



# రుణమాఫీ కోసం పోరాడుతాం

**రెండు రోజుల్లో వివరాలు సేకరిస్తాం**

**రైతులకు న్యాయం చేయాలన్నదే లక్ష్యం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

రుణమాఫీ కోసం ప్రత్యక్ష కార్యాచరణ చేపట్టి పోరాటాలు చేస్తామని కెటిఆర్ వెల్లడించారు. రుణమాఫీ డొల్లగా తేలిపోయిందని, రెండు రోజుల తర్వాత క్షేత్రస్థాయి నుంచి వివరాలు సేకరిస్తామని తెలిపారు. ౖతులకు న్యాయం జరగాలన్నదే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు.



2

# 'సాఫ్ట్'వేర్ దోపిడీ

**బోర్డు తిప్పేసిన 'ఫ్రైడే అప్ కన్సల్టెన్సీ' ేకంపెనీ..**

**రూ.10 కోట్లు టోకరా**

హైదరాబాద్: హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో మరో సాఫ్ట్‌వేర్ కంపెనీ బోర్డు తిప్పేసింది. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యప్ప సోసైటీ 100 ఫీట్ రోడ్ లో 'ఫ్రైడే అప్ కన్సల్టెన్సీ' పేరుతో కంపెనీని కేటుగాళ్లు నిర్వహించారు. కన్సల్టేషన్ కంపెనీ దాదాపు 600 మందికి పైబడిన నిరుద్యోగుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసింది. ఒక్కొక్కరి నుంచి రూ. 1లక్ష, రూ. 50,000 వేల చొప్పున వసూళ్లకు పాల్ప డింది. శిక్షణ ఇచ్చి జాబులు పేరిట సదరు కంపెనీ ప్రతినిధులు నమ్మించి మోసానికి తెగబడ్డారు. శిక్షణ అనంతరం ప్లేస్మెంట్ సైతం ఇప్పిస్తానంటూ నమ్మించి కుచ్చు టోపీ పెట్టారు. ఈ కంపెనీకి హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, విజయవాడ కేంద్రాలుగా మరిన్ని బ్రాంచ్‌లు ఉన్నట్లు తెలుస్తోంది. బాధితుల నుంచి సుమారు రూ. 10 కోట్లు వసూళ్లు చేసిన సదరు కంపెనీ.




ఉన్నపళంగా కార్యాలయానికి తాళం వేసింది. మ్నొత్తం రూ. 10కోట్లు వసూలు కాగానే రాత్రికి రాత్రికి బోర్డు తిప్పేశారు. శనివారం ఉదయం ట్రైనింగ్

మిగతా 2లో

అక్షర విజేత

## ప్రాణాలు కాపాడాల్సిన వైద్యురాలి
# చేతికే కన్నం వేయడం కరెక్టేనా

అక్షర విజేత, నారాయణఖేడ్:నారాయణఖేడ్ లో ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యుల నిరసనకోల్కత్తాలో అర్జీ కర్ ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిగా పనిచేస్తున్న మహిళలపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, శనివారం నారాయణఖేడ్ పట్టణంలో స్థానిక వైద్యులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ వైద్యులు మాట్లాడుతూ ప్రాణం నిలబెట్టాల్సిన వైద్యుల చేతికి కన్నం వేయడం ఎంతవరకు సమంజసనీయం అని అన్నారు. ఒక ఘటన మరువకముందే మరో ఘటన వెలికి రావడం బాధాకరం అన్నారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ వైద్యులు వైద్యులు చంద్రశేఖర్ గౌడ్, సంజు మిఠారె, రాజ్ భూషణ్, ప్రమోద్ పాటిల్, నారాయణ, మరియు ఆర్ఎంపి వైద్యులు వైద్యుడు శ్రీనివాస్, వైద్యులు నర్సాపూర్ శంకర్, జాన్ వెస్లీ, చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




## భవన నిర్మాణ కార్మికులకు
## ఇతర రాష్ట్రాల మాదిరిగా సదుపాయాలు కల్పించాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్

అక్షర విజేత మహేశ్వరంమహేశ్వరం మండల కేంద్రంలో మహేశ్వరం మండల్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మహేశ్వరం అడ్డాలో కూలి రేట్ల బోర్డును ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామ్మోహన్, మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో భవన నిర్మాణ కార్మికులకు ద్విచక్ర వాహనాలు పెన్షన్ సబ్సిడీతో పరికరాలు ప్రభుత్వ రంగ సంస్థలలో పని కల్పించడం లాంటి చర్యలు చేపడుతుంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు ఇవేవీ పట్టించుకోకుండా సెక్స్ ద్వారా వస్తున్న డబ్బులను దారి మళ్ళించి అనేక రూపాలలో ప్రభుత్వం ఉపయోగిస్తూ అన్యాయం చేస్తున్నారని అన్నారు గతంలో రోడ్డు నిర్మాణాలు పార్కు నిర్మాణాలు ఎమ్మెల్యేల జీతాలకు ఉపయోగించినట్టుగానే ఈ ప్రభుత్వం కూడా ఈ నిధులను దారి మళ్లించే కుట్ర చేస్తుందని అన్నారు సంక్షేమ బోర్డులు భవన నిర్మాణ కార్మికులు చేరి అందులో ప్రమాదవశాత్తు మరణించిన అంగవైకల్యం జరిగిన వివాహాలు. రెండు కాన్పులకు నిధులు ఇలాంటి సదుపాయాలు పొందాలని కార్మికులకు పిలుపునిచ్చారు కార్మిక శాఖ అధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించి సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు ఇతర రాష్ట్రాల కార్మికులు ఈ ప్రాంతంలో పనిచేస్తున్నారని వారందరూ సంఘంలో చేరి సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే లబ్ధి పొందాలని కోరారు సిఐటియు జిల్లా



కోశాధికారి జి కవిత జిల్లా ఉపాధ్యక్షులు అలువాల రవికుమార్ మండల కన్వీనర్ శేఖర్ లో మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మహేశ్వరం ప్రాంతంలో కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం సిఐటియు కృషి చేస్తుందని అన్నారు కార్మికులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ పోరాటం చేస్తున్నామని అన్నారు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు స్వర్ణగంటి చంద్రయ్య జోరల శ్రీశైలం మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాలకు గురైన సమయంలో కార్మికులు మృతి చెందిన సందర్భంలో వారి కుటుంబాల కండగా ఉంటూ సమాజ సేవ చేస్తున్నామని అన్నారు కార్మికులందరినీ ఐక్యం చేస్తూ హక్కుల కోసం పోరాటంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో కటికల శంకర్, కానాపురం చెన్నయ్య,కానాపురం రాజు, పేయ్యల రవి, జి రాములు, ప్రకాష్, డి యాదగిరి, పైజుల్ల,ఒగ్గు మల్లేష్, పర్వతాలు, కన్నయ్య, తిరుపతయ్య, అచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు

## వైద్యురాలి పై ఆత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన..

అక్షర విజేత గద్వాల టౌన్:వైద్యురాలి పై ఆత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి పీజీ విద్యార్థిని మౌనిత కుటుంబానికి న్యాయం చేయాలి..మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడుకోల్కతాలో ఐదు రోజుల క్రితం వైద్యారాలిపై అత్యాచారం,హత్య ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల,హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ లో కాలేజ్ విద్యార్థులతో ఆందోళన చేశారు.పీజీ విద్యార్థిని మౌనిత దెబ్నత్‌కు కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బాసు శ్యామల మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఆఖరికి ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్లకు ఆసుపత్రిలో రక్షణ లేకుండా పోతోందన్నారు. విధుల్లో ఉన్న డాక్టర్లే అత్యాచారానికి గురవుతుంటే దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థమవుతుందని అన్నారు. ఇదేనా స్వాతంత్ర్యం అని ప్రశ్నించారు. ఎలా అయితే పోలీసులకు,లాయర్లకు , ప్రభుత్వ ఆఫీసర్లకు తాము విధుల్లో ఉండగా రక్షణ కల్పిస్తారో,అదేవిధంగా ప్రభుత్వ డాక్టర్లకు కూడా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.పోస్టుమార్టం రిపోర్టును బహిర్గతం చేయాలని బాసు శ్యామల డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలోగీత, పావని,శ్రీలేఖ, అర్చన,ఎమ్ డి.మాజు,రహమాద్,విష్ణు,గంగాధర్,రేహాన్, జిలానీ,రామ్ చరణ్,గోపి,కామేష్,పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..




## ఎయిమ్ జిల్లా నాయకులు కాకర్ల సత్యంను పరామర్శించిన ఎయిమ్ నాయకులు.

అక్షర విజేత: చింతలపూడి.చింతలపూడి ఎయిమ్ జిల్లా నాయకులు కాకర్ల సత్యం మాష్టారి తండ్రి ఇటీవల గుండె పోటు తో మరణించడంతో దుఃఖం లో ఉన్న కుటుంబాన్ని ఓదార్చిన నాయకులు.ఈ లోకంలో జనన మరణాలు సాధారణమని వెంకటేశ్వరావు మంచి జీవితం జీవించారని,తన జీవిత కాలంలో చింతలపూడి పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించిన ఘనత ఆయనకే దక్కుతుంది అని వ్రాసే.ఆనంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పొడేటి రాంబాబు,భూపతి రమేష్, అందుగల పవన్, దేవరాజ్ మొదలగువారు పాల్గొన్నారు.

## గద్వాల నియోజకవర్గంలో మంత్రి జూపల్లి కృష్ణారావునీ అడ్డుకున్న నాయకులు



అక్షర విజేత గద్వాల టౌన్: గద్వాల నియోజకవర్గంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి ప్రాజెక్టుల పర్యటనకు వెళ్తున్న కాన్వాయ్ ని అడ్డుకున్న గద్వాల నియోజకవర్గ సరిత వర్గ కాంగ్రెస్ నాయకులు...గద్వాల పట్టణం చింతలపేట దగ్గర మంత్రి జూపల్లి కాన్వాయ్ పైకి ఒక్కసారిగా దూసుకు వచ్చిన కాంగ్రెస్ నాయకులు...మాజీ జడ్పీటిసి సరిత ఇంటికి వచ్చేవరకు కన్వాయ్ అడ్డుకుంటామని పోలీసులతో వాగ్వివాదానికి దిగిన కాంగ్రెస్ నాయకులు...చివరకు మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ నాయకులు సరిత ఇంటికి వస్తానని చెప్పడంతో వెనక్కి తగ్గారు...

## రాష్ట మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కు స్వాగతం పలికిన గద్వాల ఎమ్మెల్యే



అక్షర విజేత గద్వాల్ టౌన్ గద్వాల నియోజకవర్గంలోని ప్రాజెక్టుల పరిశీలన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాటు ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.

## కోలోకతా ఘటనపై పెద్ద శంకరంపేట వైద్యుల నిరసన...

24 గంటల పాటు సాధారణ వైద్య సేవలు నిలిపివేత..

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:కోల్ కతా లో వైద్యురాలని అమానుషంగా లైంగికంగా దాడి చేసి హత్య చేసిన నేరస్థులను కఠినంగా శిక్ష విధించాలని పెద్ద శంకరంపేటలో ప్రైవేట్ హాస్పిటల్ వైద్యులు ఇండియన్ మెడికల్ అసోసియేన్ కు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టారు.. 24 గంటలపాటు చేపట్టనున్న ఈ నిరసన కార్యక్రమం లో అత్యవసర సేవలను మినహాయించి సాధారణ సేవలను బహిష్కరించారు.. పేటలోని వివిధ ప్రవేట్ హాస్పిటల్ లతోపాటు ప్రథమ చికిత్స లయాలు కూడ మూసివేసి డాక్టర్లు ప్లకార్డులను ప్రదర్శిస్తూ బాధిత వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.. డాక్టర్లకు వైద్య సిబ్బందికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగమేశ్వర్ రెడ్డి, డాక్టర్ పద్మాలయ శ్రీనివాస్, రాఘవులు, ఫణి కుమార్, గుజ్జరి అనిల్, రవి, ప్రకాష్, విట్టల్. మహిపాల్,తదితరులు పాల్గొన్నారు..



అక్షర విజేత

# అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కి వివాహ ఆహ్వానం



**అక్షర విజేత గద్వాల్ టౌన్** ప్రెసిడెంట్,చేనేత సహాకార సంఘం,అయిజ గడిగె సిద్ధిరామప్ప కర్నూల్ లోని ఈ నెల 22 తారీఖున జరిగే గడిగె సిద్ధిరామప్ప కుమార్తె వివాహ వేడుకకు హాజరు కావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి,నాగేశ్వర్ రెడ్డి,పుల్లూరు రఘురెడ్డి,తిమ్మారెడ్డి,తదితరులు ఉన్నారు

# మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య ఇంటికి మంత్రి జూపల్లి కృష్ణారావు



**అక్షర విజేత గద్వాల్ టౌన్** గద్వాల నియోజకవర్గంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి ప్రాజెక్టుల పర్యటనకు వెళ్తున్న కాన్వాయ్ ని అడ్డుకున్న గద్వాల నియోజకవర్గ సరిత వర్గ కాంగ్రెస్ నాయకులు...గద్వాల పట్టణం చింతలపేట దగ్గర మంత్రి జూపల్లి కాన్వాయ్ పైకి ఒక్కసారిగా దూసుకు వచ్చిన కాంగ్రెస్ నాయకులు.మాజీ జడ్పీటిసి సరిత ఇంటికి వచ్చేవరకు కన్వాయ్ అడ్డుకుంటామని పోలీసులతో వాగ్వివాదానికి దిగిన కాంగ్రెస్ నాయకులు.చివరకు మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ నాయకులు సరిత ఇంటికి వస్తానని చెప్పడంతో వెనక్కి తగ్గారు

# గీతాంజలి హై స్కూల్ లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**అక్షర విజేత నర్సంపేట** నర్సంపేట లోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థిని విద్యార్థుల మధ్య సోదర భావం పెంపొందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని, తద్వారా భావి తరాలకు ఇది ఒక సందేశం అని తెలిపారు. ఈ వేడుకలలో విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టి తమ సోదర భావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పవన్ కుమార్, రాధా, పూర్ణచందర్, రాజు, సోనీ, అజయ్, వీరన్న, శంకర్, కృష్ణ, హుస్సేన్ లు పాల్గొని విద్యార్థులందరికీ తమ ఆశీస్సులు అందజేశారు

# శ్రీ రాగా ప్లే స్కూల్లో రాఖీ సందడి

**విద్యార్థులకు రాఖీలు కట్టిన విద్యార్థినిలు**

**సందడి వాతావరణం మధ్య వెల్లివిరిసిన ఆనందం**

**పులకించిన పాఠశాల యాజమాన్యం**

**సంస్థ సేవల పట్ల మురిసిన విద్యార్థుల తల్లిదండ్రులు**




**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** ఈ పాఠశాల యాజమాన్యం పలు సందర్భాల్లో విద్యార్థులలో ఆనందం సంతోషం నింపేందుకు పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. యాజమాన్యం నిర్వాకులు మాల్లారపు వరప్రసాద్, మల్లారపు కవితలు విద్యార్థుల దశ నుండే వారిలో వివిధ రంగాల్లో చైతన్యం నింపేందుకు చేస్తున్న కృషి మరువలేనిదని విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడుతుండడం గమనార్హం.కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని మెధర బస్తీ లో వున్న శ్రీ రాగా ప్లే స్కూల్ లో శనివారం రాఖి పౌర్ణమి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉపాధ్యాయులతో కలిసి స్కూల్ డైరెక్టర్ మాల్లారపు కవిత ప్లే స్కూల్ లో తయారు చేసిన బుడ్డి బుడ్డి రాఖీలు అబ్బాయిలకు అమ్మాయిలతో కట్టించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాల్లారపు వరప్రసాద్ మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ళు అక్కా తమ్ముళ్ల మధ్య అనురాగాన్ని ప్రేమాభిమానాలను దృఢ పరుచుట యే ఈ రాఖి పండుగ ముఖ్యోద్దేశం అన్నారు. ఎంతో దూరంలో ఉన్నాసరే అన్న తమ్ముళ్ల కోసం కోసం వచ్చి ప్రేమాభిమానంతో రాఖీ కట్టుకోవడం మన ఆనవాయితీ అన్నారు. ఈ పండుగ కారణంగా కుటుంబ సంబంధాలు మెరుగుపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, సంధ్య, జ్యోతి, చైతన్య, రాంసింగ్, పూజిత, నాగమణి, హారిక ప్లే స్కూల్ చిన్నారులు పాల్గొన్నారు.

# డెంగ్యూ, మలేరియా వ్యాధులు రాకుండా చూసుకోవాలి

**అక్షర విజేత గద్వాల్ టౌన్**గట్టు మండలం ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి రోగాలు రాకుండా చూసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజలకు పాట రూపంలో అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఆదేశాలతో డిపిఆర్ఓ రఫీ యుద్దిన్ ఆధ్వర్యంలో, జోగులాంబ గద్వాల జిల్లా, గట్టు మండల పరిధిలోని చిన్నోని పల్లి గ్రామంలో శనివారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజలకు స్వచ్ఛదనం పచ్చదనం, బాల్య వివాహాల నిర్మూలన, మూఢనమ్మకాల నిర్మూలన, అక్షరాస్యత, పరిశుభ్రత తదితర అంశాలపై గేయ రూపంలో వాలు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్, కేశవులు, రాహుల్, హజ్రత్, స్వామి, భూపతి, రమాదేవి, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.



# ఐదువేల కోట్ల రూపాయలతో తుని నియోజకవర్గం అభివృద్ధి.

**టిడిపి పొలిటి బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు.**



**అక్షర విజేత కోటనందూరు..**తుని నియోజవర్గానికి బంగారు బాటలు పరిచేందుకు పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు భవిష్యత్తు ప్రణాళికలకు రూపకల్పన చేస్తున్నారు. భవిష్యత్ తరాలకు ఉపాధి కల్పన, గ్రామీణ అభివృద్ధి వంటి పథకాలతో పాటు భారీ పరిశ్రమల ఏర్పాటుకు యనమల రామకృష్ణుడు తన రాజకీయ పలుకుబడిని రంగ తీస్తున్నారు. రానున్న కాలంలో అడిగే వారి కొందరికి ఉద్యోగ కల్పన చేసే బాధ్యత కూడా తీసుకున్న యనమల ఆ దిశగా పరిశ్రమల స్థాపనకు అవిరాల కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే యనమల దివ్య అధ్యక్షతన స్థానిక సాయి వేదిక ఫంక్షన్ హాల్ లో జరిగిన విద్యా కమిటీల రథసారథులు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ల పరిచయ వేదిక సభలో ప్రసంగించిన యనమల రామకృష్ణుడు రాబోయే ఐదేళ్లలో ఐదు వేల కోట్ల రూపాయలతో తుని నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తామని వెల్లడించారు. నిధుల కొరత ఉండబోదని, స్థానిక నాయకులు ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలను రూపొందిస్తే ఆ పథకాలకు నిధులు ఇచ్చే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. భవిష్యత్తులో నియోజకవర్గం రాష్ట్రానికే ఆదర్శప్రాయంగా నిలిచేలా తీర్చి దిద్దుతానని చెప్పిన యనమల, ఇదే సమయంలో భారీ పరిశ్రమంలో స్థాపనకు కృషి జరుగుతుందన్నారు. రానున్న కాలంలో అడిగే ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పించే దిశగా పరిశ్రమలను నెలకొల్పుతామన్నారు. స్థానిక నాయకులు కానీ అధికార యంత్రం గాని పారదర్శకంగా వ్యవహరించాలని సూచించిన యనమల... స్థానిక ఎన్నికల్లో పైరవీలకు చోటు ఉండదని ప్రజలు కోరుకునే వారికే సీట్లు ఇస్తామన్నారు. జనసేన బిజెపి నాయకులతో తెలుగుదేశం శ్రేణులు కలిసి పయనించాలని సూచించారు. గ్రూపులను ప్రోత్సహిస్తే సహించేది లేదని హెచ్చరించినాయన అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలన్నారు. తాను ఆరు పర్యాయాలు ఒకే పార్టీ ఒకే గుర్తు ఒకే నియోజకవర్గంలో గెలుపొందానని ఎమ్మెల్యే యనమల దివ్య కూడా ఇదే తరహాలో 40 ఏళ్ళకు పైబడి గెలుపు పొందేలా ప్రజా మన్ననలు పొందాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆటో రాష్ట్రంలోనూ ఇటు నియోజకవర్గంలోనూ రోజుకో కుంభకోణం వెలుగు చూస్తుందన్నారు. అన్నింటిపై దర్యాప్తు కొనసాగుతుందని, దోచుకున్న డబ్బును రికవరీ చేయిస్తామని ఆయన స్పష్టం చేశారు. సీనియర్ జర్నలిస్ట్ కాతా సత్యనారాయణ హత్య కేసును తిరగదోడుతున్నామని, దోషులను వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు. నిందితులను శిక్షించి జర్నలిస్ట్ సత్యనారాయణ కుటుంబానికి న్యాయం చేస్తామని చెప్పారు

# హ్యాండ్లూమ్ టెక్నాలజీలో ప్రవేశాలు

**అక్షర విజేత గద్వాల్ టౌన్**జోగులాంబ గద్వాల ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ 2024- 25వ సంవత్సరం ప్రవేశాల కొరకు జిల్లాలోని హరిత హెూటల్ నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు పి .గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో హైదరాబాద్ నుండి టి. ఎస్. సి. ఓ స్పెషల్ ఆఫీసర్ శ్రీ రతన్ కుమార్ విచ్చేసినట్లు మరియు గద్వాల, వనపర్తి జిల్లాలోని చేనేత సంఘ అధ్యక్షులు, మాస్టర్ వీవర్స్ హాజరయ్యారని ఆయన తెలిపారు.హైదరాబాద్ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం నందు మూడు సంవత్సరాల డిప్లొమా ఇన్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్స్ కు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 60 సీట్లు కేటాయించినట్లు, మరియు మూడవ సంవత్సరంలో ఉద్యోగ కల్పనా నిమిత్తం కాలేజ్ క్యాంపస్ సెలక్షన్స్ కూడా జరుపనున్నట్లు ఆయన తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని, కోర్స్ లో చేరిన విద్యార్థులకు నెలకు రూ.2500/- ఉపకార వేతనం రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని, కాలేజీ ఫీజు సంవత్సరానికి రూ. 4050/- రూపాయలు మరియు వసతి సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలుపుతూ ఈ కోర్సు పూర్తి చేసిన వారికి పలు రకాల ఉద్యోగాలకు అర్హత ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.



అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## వైద్యురాలిపై ఆత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ ఆందోళన

**అక్షర విజేత గద్వాల్ టౌన్** జోగులాంబ గద్వాల జిల్లా కోల్‌కతాలో ఐదు రోజుల క్రితం వైద్యురాలిపై అత్యాచారం,హత్య ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల,హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ లో కాలేజ్ విద్యార్థులతో శనివారం ఆందోళన చేశారు.పీజీ విద్యార్థిని మౌనిత దెబ్నత్‌కు కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు..ఈ సందర్భంగా బాసు శ్యామల మాట్లాడుతూ..స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఆఖరికి ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్లకు ఆసుపత్రిలో రక్షణ లేకుండా పోతోందన్నారు. విధుల్లో ఉన్న డాక్టర్లే అత్యాచారానికి గురవుతుంటే దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థమవుతుందని అన్నారు. ఇదేనా స్వాతంత్ర్యం అని ప్రశ్నించారు. ఎలా అయితే పోలీసులకు,లాయర్లకు , ప్రభుత్వ ఆఫీసర్లకు తాము విధుల్లో ఉండగా రక్షణ కల్పిస్తారో,అదేవిధంగా ప్రభుత్వ డాక్టర్లకు కూడా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.పోస్టుమార్టం రిపోర్టును బహిర్గతం చేయాలని బాసు శ్యామల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గీత,సునీత,పావని,శ్రీలేఖ,అర్చన,మాజు,రహమాద్,విష్ణు,గంగాధర్,చౌహాన్, జిలానీ,రామ్ చరణ్,గోపి,కామేష్,పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## కలకత్తాలో వైద్య విద్యార్థినిపై అత్యాచార ఘటనను నిరసిస్తూ ఖమ్మం ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యుల నిరసన

**అక్షర విజేత ఖమ్మం:**–కలకత్తాలో ఓ వైద్య విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి , ఆపై దారుణ హత్యకు నిరసనగా పెవిలియన్ గ్రౌండ్ నుంచి సర్దార్ పటేల్ స్టేడియం వరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరియు మెడికల్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబులెన్స్ సహా భారీ ర్యాలీ నిర్వహించారు . ప్రైవేట్ ఆసుపత్రిలో ఓ పి సేవలు నిలిపివేసి నిరసన చేపట్టారు . ఆసుపత్రిలోనే మహిళలకు రక్షణ లేకపోతే ఇంకెక్కడ రక్షణ ఉంటుందని అన్నారు . వెంటనే దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ కంభంపటి నారాయణ రావు , జనరల్ సెక్రటరీ డాక్టర్ కాసుకుర్తి జగదీశ్ బాబు , ట్రెజరర్ డాక్టర్ గుబ్బల స్వప్న




మరియు ఐఎంఏ మెంబర్స్ , జిల్లా వ్యాప్తంగా ఉన్న వైద్యులు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు .

## ఈ నెల 21న పొంగులేటి ఉచిత కోచింగ్ క్యాంప్ ప్రారంభం

**అక్షర విజేత ఖమ్మం :**–పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగ అభ్యర్థులను రానున్న పోటీపరీక్షలకు సన్నద్ధం చేసే ఉద్దేశ్యంతో రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న పొంగులేటి శ్రీనన్న ఉచిత కోచింగ్ క్యాంప్ ను ఈ నెల 21న బుధవారం ప్రారంభిస్తున్నట్లు.. పొంగులేటి కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉచిత కోచింగ్ క్యాంప్ కు సంబంధించిన గోడపత్రికను.. క్యాంపు కార్యాలయంలో రైట్ ఛాయిస్ చైర్మన్ మెండెం కిరణ్ తో కలిసి శనివారం




ఆవిష్కరించారు. ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం బైపాస్ రోడ్ లో ఉన్న రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఆగస్ట్ 21న ఉదయం 9గంటలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా కోచింగ్ క్యాంప్ ప్రారంభమౌతుందని ఆయన తెలియజేశారు. ఇంకా పేరు నమోదు చేసుకోని అభ్యర్థులు ఎవరైనా ఉంటే 8985096699 ఫోన్ నెంబర్ కు వాట్సప్ లో తమ పేరు, ఫోన్ నెంబర్, గ్రామం, మండలం వివరాలను నమోదు చేసుకోవాలని దయాకర్ రెడ్డి కోరారు.

## వైద్య విద్యార్థిని సామూహిక అత్యాచారం చేసిన నిందితులను అరెస్ట్ చేయాలి.

**ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్:**

**అక్షర విజేత,కరీంనగర్:**పశ్చిమ బెంగాల్లో శిక్షణ వైద్యురాలపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, శనివారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మంచిర్యాల చౌరస్తాలో ప్లే కార్డ్స్ పట్టుకుని నిరసన కార్యక్రమం చేపట్టారు. కలకత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పై సభ్య సమాజం తలదించుకునే విధంగా అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బ్రాహ్మణపల్లి యుగంధర్ మాట్లాడుతూ..అత్యాచార నిందితులను గుర్తించి వారికి ఉరిశిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని కోరారు.మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు.వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యం ఏదో ఒక చోట మహిళలపై అగాయిత్యాలు జరుగుతున్న ప్రభుత్వాలు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. మహిళలపై దాడులు చేస్తే శిక్షించుటకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలని అయన కోరారు. విద్యార్థులు, యువకులు మత్తు మందు పదార్థాలకు లోనై విచక్షణారహితంగా వ్యవహరిస్తూ..అత్యాచార సంఘటనలకు పాల్పడుతున్నప్పటికీ ప్రభుత్వాలు గంజాయి, కోకాయిన్ లాంటి మత్తు పదార్థాలను




కట్టడి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అనేక నష్టాలను మహిళలు చవిచూడాల్సి వస్తుందని తక్షణమే జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కలకత్తాలో సామూహిక అత్యాచారం జరిగిన వైద్య విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని, అత్యాచార నిందితులను వెంటనే శిక్షించాలని సెంట్రల్ ప్రొటెక్ట్ యాక్ట్ లాంటి చట్టాలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు చెంచల మురళి, డాక్టర్ సుస్మిత రెడ్డి, పల్లవి, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, అపర్ణ, శృతి రెడ్డి, సాహితి, వెంకట్ రెడ్డి, రమేష్ లతోపాటు ఒమేగా, అమృత, ఎడవల్లి విజేందర్ రెడ్డి, ఆసుపత్రుల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన చిన్ననాటి మిత్రులు

**అక్షర విజేత చెన్నారావుపేట**వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రము లోని హైస్కూల్లో 1994- 95 వ



సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న బాకీ సుధాకర్ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబానికి తనతో చదువుకున్న స్నేహితులందరూ కలిసి 25,500 తన భార్య కుమారులకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్ర రవీందర్, మన్నెం వీరేందర్ రెడ్డి, కత్తి కుమారస్వామి, అనుముల సుధాకర్ ,పాలకుర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**అక్షర విజేత గజ్వేల్:**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం నరసన్నపేట గ్రామంలో శనివారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.నరసన్నపేట గ్రామానికి చెందిన రాజమైన కళ్యాణి కి 60000రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి,తాజా మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింలు,భీమ్ రెడ్డి రాంరెడ్డి,ఊడెం రాంరెడ్డి, గణేష్,హరి,విజయ్,కర్ణాకర్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## గట్టు ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు.



**అక్షర విజేత గద్వాల్ టౌన్**మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య తో కలిసి గట్టు ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు ప్రభుత్వ సలహాదారులు ఆదిత్య నాథ్, స్థానిక ఎమ్మెల్యే ఉన్నారు.

అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# కాగజ్ నగర్ పట్టణంలో మౌన ప్రదర్శన




**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కోల్ కతా మెడికల్ కాలేజీ వైద్యురాలిపై అత్యాచారానికి నిరసనగా కాగజ్ నగర్ రాజీవ్ గాంధీ చౌక్ నుంచి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మౌన ప్రదర్శన నిర్వహించారు. సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు మాట్లాడుతూ.. మహిళ వైద్యురాలిని హత్య చేసిననిందితులను పట్టుకోవడంలో స్థానిక పోలీసులు విఫలం చెందారని విమర్శించారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలన్నారు.

# వృద్ధురాలి మృతదేహం లభ్యం

**అక్షర విజేత నేలకొండపల్లి** భావి నుంచి బయటకు తీసిన



ఫైర్ సిబ్బంది... రెండు రోజుల క్రితం బావిలో పడినట్లు గా భావిస్తున్న స్థానికులు.. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది..

# శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు మున్సిపల్ కమిషనర్

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కాగజ్ నగర్ మున్సిపాలిటీ లోని సంజీవయ్య కాలనీ, మార్కెట్ ఏరియా తదితర లోతట్టు ప్రాంతాలలోకి వర్షపు నీరు రాకుండా శాశ్వత



పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. లోతట్టు ప్రాంతాల సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదికలను పంపించడం జరిగిందన్నారు. వాటికి అనుమతులు రాగానే చర్యలు చేపడతామని తెలిపారు. డ్రైనేజీ ఆక్రమణలపై కూడా దృష్టి సారిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# మాజీ ఎంపీటీసీ బాలస్వామి ని పరామర్శించిన ఎమ్మెల్యే

**అక్షరవిజేత,చారకొండ:**జూపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఆరెకంటి బాలస్వామి అనారోగ్యంతో హైదరాబాద్ లో ని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం జూపల్లి రాములు యాదవ్ ద్వారా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తెలుసుకొని శనివారం కేర్ ఆసుపత్రికి వెళ్లి బాలస్వామి నీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ల ద్వారా తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే వారికి ఆర్థిక సాయం అందజేశారు.ఎమ్మెల్యే వెంట మాడుగుల మాజీ జెడ్పిటిసి ధర్మవరం ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సేవ్ దళ్ జిల్లా ఉపాధ్యక్షులు కొయ్యాల పుల్లారావు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు

**అక్షర విజేత నేలకొండపల్లి** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరోకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని గోకినేపల్లి జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. ముదిగొండ మండలం గోకినేపల్లి జాతీయ రహదారిపై అగి ఉన్న లారీని వెనుక నుంచి బలంగా డీ కోటడంతో గుగులోతు సంతోష్ (22) అనే వ్యక్తి మృతి చెందగా, గుగులోతు సతీష్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం నేలకొండపల్లి మండలం మంగాపురం తండాకు చెందిన గుగులోతు సంతోష్, గుగులోతు సతీష్ బైక్ పై ఖమ్మం వెళ్లి తిరిగి వారి స్వగ్రామానికి వస్తుండగా గోకినేపల్లి వద్ద జాతీయ రహదారిపై ఆగివున్న లారీని వెనుక నుంచి ఢీకొట్టారు. గమనించిన స్థానికులు సమాచారంతో అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సంతోష్ మృతి చెందారు. సతీష్ కూడా తీవ్ర గాయాలు కావడంతో మృతితో పోరాడుతున్నాడు. సంతోష్ ఇంటర్ చదువుతుండగా, సతీష్ ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్నట్లు సమాచారం. కలిసిమెలిసి తిరిగిన మిత్రులలో ఒకరు మృతి చెందడంతో ఒక్కసారిగా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. జరిగిన ప్రమాదంపై ముదిగొండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ప్రైవేట్ టీచర్లు సమర్థులు కారా ?

ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళనంలో సీఎం రేవంత్ కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలు ప్రైవేటు టీచర్లను నిరాశ పరుస్తున్నాయి. ఇంటర్, డిగ్రీ ఫెయిల్ అయిన వారితో ప్రైవేట్ స్కూల్స్ నడుపుతున్నారని చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో దుమారం రేపుతున్నాయి. ఇంటర్, డిగ్రీ ఫెయిల్ అయి ప్రైవేట్ స్కూల్స్ నడుపుతున్నారంటే దేనికి సంకేతం? అది ప్రభుత్వ వైఫల్యం కిందకు రాదా? ఈ విషయంలో అధికారుల పనిని కూడా నిర్వీర్యం చేసినట్లు కాదా? అసలు ప్రైవేట్ స్కూల్స్ కు గుర్తింపు ఎట్లా వస్తది.



గవర్నమెంట్ టీచర్లకు, ప్రైవేట్ టీచర్లకు చాలా తేడాలు ఉంటాయి. గవర్నమెంట్ టీచర్లు ప్రభుత్వ విద్య విధాన నిబంధనల మేరకు పనిచేస్తే సరిపోతుంది. కానీ ప్రైవేటు టీచర్లకు అలా కాదు. వాళ్లు కొంత మెరుగు పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తది. స్కూల్స్ లో మంచి ర్యాంకులు తేవడం, స్టూడెంట్, పేరెంట్స్ లో మంచి పేరు తెచ్చుకోవడం, సొసైటీలో స్కూల్ ఇమేజ్ ను కాపాడుకోవడం వంటి వాటిని ఎదుర్కోవాల్సి వస్తది. ఇదంతా ఉన్నా... ఏడాదికి ఆ ఉద్యోగం ఉంటుందో, ఊడుతుందో తెలియని పరిస్థితి. ఒకవేళ వాళ్ళు మంచి జీతం కోసం కావాలన్నా వేరే ప్రైవేట్ స్కూల్ కి వెళ్తారు. అక్కడ ఉన్నత పోస్టు తీసుకున్న కూడా విధానంలో మార్పు మాత్రం ఉండదు. ఆ స్కూల్లో కూడా మంచి ర్యాంకులు, మంచి పేరు, స్కూలు సొసైటీ పేరు కాపాడాల్సిన పరిస్థితి. ప్రభుత్వ టీచర్లకు అలా కాదు. ఒకసారి ఉద్యోగం సంపాదిస్తే చాలు జీవితమంతా సాఫీగా గడిపేయవచ్చు. ప్రైవేట్ టీచర్లుమాత్రం ఎప్పటికప్పుడు అప్డేట్ అవ్వాల్సిందే.

అసలు సీఎం రేవంత్ ప్రైవేట్ టీచర్లపై మాట్లాడిన మాటలు ప్రభుత్వ టీచర్లకు ఉత్సాహం కల్పిస్తుందేమో గానీ ఉన్నత పరిస్థితి మాత్రం రాదని పలువురు ప్రైవేట్ టీచర్లు, విద్యా నిపుణులు అంటున్నారు. గత సర్కార్ లో అర్హత లేకుండా స్కూల్ పర్మిషన్ ఇచ్చినట్లుగా, అధికారులు, గవర్నమెంట్ టీచర్లు ఇంకా బాగా పనిచేయాలని, అందుకే మీకు పదోన్నతులు కల్పించామని, పరోక్షంగా చెప్పేందుకే ప్రైవేట్ టీచర్లపై ఆరోపణలు చేస్తున్నట్లు ఉందని మేధావులు విద్యా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

గతంలో గానీ, ప్రస్తుతం గానీ, సీఎం రేవంత్ చెప్పిన విధంగా ఏ ప్రైవేట్ స్కూల్ అయినా ఏ క్వాలిఫికేషన్ లేకుండా నడిచిందా..?, అలాంటి స్కూల్స్ ఎన్ని గుర్తించారు? ఆ స్కూల్స్ కి పర్మిషన్ ఇచ్చే విద్య శాఖ అధికారులపై ఎంతవరకు కఠిన చర్యలు తీసుకున్నారు? అన్న ప్రశ్నల వరుసలో ప్రశ్నల వర్షం కురుస్తున్నాయి. ఇది అంతా ప్రభుత్వ టీచర్లకు పదోన్నతులు కల్పించేందుకు గానూ సీఎం ఏదో ఫలితం ఆశించే భాగంగానే మాట్లాడారని ప్రైవేట్ టీచర్ల నుంచి విమర్శలు వస్తున్నాయి.

ప్రభుత్వ టీచర్లకు పదోన్నతులు ఇచ్చి, ప్రైవేట్ టీచర్లపై నిరాశపరిచే వ్యాఖ్యలు చేసినంత మాత్రాన ప్రైవేటు టీచర్లకు ఇమేజ్ ఏ మాత్రం తగ్గదని అంటున్నారు ప్రైవేట్ టీచర్ల సంఘాలు. ప్రైవేట్ టీచర్లను కించ పరుస్తున్నారు అంటే.. గవర్నమెంట్ టీచర్లు మరింత బాగా పనిచేయాలని పరోక్షంగా చెప్పడమే. ఎందుకంటే ప్రభుత్వ స్కూలులో సరైన సౌకర్యాలు ఉండవని, అక్కడ టీచర్లు బాధ్యతగా ఉండరని విద్యార్థుల తల్లిదండ్రుల్లో బలమైన భావం ఉంది. మంచి కార్పొరేట్ స్కూల్స్ లో ఉపాధ్యాయులు, మౌలిక వసతులను చూసిన తరువాతే కదా విద్యాశాఖ అధికారులు గుర్తింపు ఇస్తారు... మరి గవర్నమెంట్ టీచర్లు గవర్నమెంట్ స్కూలులో ఆ సౌకర్యాలు మీద ఎందుకు దృష్టి పెట్టరు అనే భావన... విద్యార్థుల తల్లిదండ్రుల్లో వెలుగుతోంది. అసలు ఇంటర్ డిగ్రీ ఫెయిల్ అయిన వారితో ప్రైవేట్ స్కూల్ నడుపుతున్నారనే అంశం సీఎం దృష్టి వరకు వెళ్లిందంటే... అది విద్యా అధికారులతో పాటు ప్రభుత్వ వైఫల్యం కూడా ఉంటుందనే భయంతోనే అన్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే ప్రైవేట్ స్కూల్స్ కు పర్మిషన్ ఇచ్చింది విద్యాశాఖ అధికారులే కాబట్టి ప్రభుత్వము కూడా భాగస్వామ్యం అయినట్లే కదా... మరి గవర్నమెంట్ టీచర్లకు రేవంత్ రెడ్డి ఏం మెసేజ్ ఇస్తున్నట్లు...?

కొన్ని ప్రభుత్వ స్కూల్స్ కు మౌలిక సదుపాయాలు ఉండవు, టీచర్లు ఉండరు, అధికారులు పట్టించుకోరు, విద్యార్థులు, తల్లిదండ్రులకు సంతృప్తి ఉండదు. కొన్ని గ్రామాల్లో నియోజకవర్గాల్లో అయితే అసలు ప్రభుత్వ స్కూల్స్ కనుమరుగు. వాటిపై దృష్టి పెట్టకుండా ప్రైవేట్ టీచర్లను కించపరచడం ఎంతవరకు సమంజసం అంటున్నారు ప్రైవేటు ఉపాధ్యాయులు. ప్రభుత్వ స్కూల్స్, టీచర్లలో లోపాలు ఉన్నాయి కాబట్టే ప్రైవేట్ స్కూల్స్ లో ఎక్కువ మంది చేరుతున్నారు. మరి ఆ లోపాలు ఎందుకు సరిదిద్దడం లేదు? ప్రభుత్వ స్కూల్లో సంఖ్య ఎందుకు తగ్గుతుందో ఆలోచిస్తున్నారా..? విద్యార్థుల నైపుణ్య విషయంలో ప్రైవేట్ స్కూల్ పిల్లలు ఎందుకు ముందుంటున్నారు... ప్రైవేట్ టీచర్ లక్ష్యం విద్యార్థికి మంచి ఫలితం సాధించేలా చేయడమే. మరి ప్రభుత్వ టీచర్ లక్ష్యాన్ని ఎవరైనా పర్యవేక్షిస్తున్నారా...? స్కూల్స్ లో తనిఖీలు చేస్తున్నారా..? ప్రైవేట్ స్కూల్స్ పై, విద్యార్థుల సంఖ్య, వారి సదుపాయాలపై పెట్టిన శ్రద్ధ.... ప్రభుత్వ స్కూల్లు, విద్యార్థులు, టీచర్లపై పెట్టకుండా ఏం చేస్తున్నారు... బిఈడి, డీఎస్సీ, జెల్ చేసిన ప్రైవేట్ లెక్చరర్లకు తీసిన ఉద్యోగాలు ఉండవు, తీసినా అవి ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి. మరి ప్రైవేటు ఉద్యోగం చేసుకోకపోతే ఎలా ముందుకు సాగాలి..? దీనిపై సీఎం రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు..?

ఓట్ల సమయంలోనే ప్రైవేట్ టీచర్లు, సంఘాలు గుర్తుకొస్తాయి. తర్వాత మర్చిపోతారు. కానీ ప్రభుత్వ టీచర్లు అలా కాదు కదా... ప్రభుత్వంతో పనిచేయాల్సిన అవసరం ఉంటుంది. ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిన పరిస్థితి. ప్రభుత్వం నడుపుతున్న రేవంత్ రెడ్డికి ప్రైవేట్ స్కూల్స్ ఎక్కువగా ఉండటం, అందులో విద్యార్థులు ఎక్కువగా చేరడం పై ఆక్కసు పెట్టుకోవడం సరైనది కాదు.. ప్రైవేట్ టీచర్లను కించపరిచి, ప్రభుత్వ టీచర్లను సంతృప్తి పరచాలనే భావనను పక్కనపెట్టి... ప్రైవేట్ స్కూల్స్ కు పోటీగా ఉండేలా ప్రభుత్వ స్కూల్స్ ను తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. ఎందుకంటే విద్యాశాఖ సీఎం దగ్గరే ఉంది కాబట్టి. ప్రైవేట్ స్కూల్స్ లో తమ పిల్లల్ని వేస్తే భవిష్యత్తు బాగుంటుందనే తల్లిదండ్రుల భావనను.... పదోన్నతులు తీసుకున్న టీచర్లు, విద్యాధికారులు మార్చే ప్రయత్నం చేసి, ప్రభుత్వ స్కూల్లో చేర్పించేలా చేయాలని చెప్పలేక పోతున్నారు. అందుకే ప్రైవేట్ టీచర్లను నిందించడం విమర్శించడం అవమానించేలా చేస్తున్నారు. ప్రభుత్వ టీచర్లకు పదోన్నతులు ఇచ్చినందుకు మాకు మంచి ఫలితం ఇవ్వాలనే సీఎం రేవంత్ రెడ్డి అడగలేక పోతున్నారు. ప్రైవేట్ టీచర్లు ఇంటర్, డిగ్రీ, ఫెయిల్ అయి స్కూల్స్ నడుపుతున్నారన్న దానపై ఇంత శ్రద్ధ పెడుతున్నారు అంటే.... ప్రభుత్వ టీచర్లకు పదోన్నతులు ఇచ్చిన కూడా ఫెయిల్ అయిన ప్రైవేట్ వారితో సమానంగా పనిచేయలేకపోతున్నారని పరోక్షంగా విమర్శించినట్లే. ప్రభుత్వ టీచర్లకు భయపడి ఇదంతా చేస్తున్నారు. ప్రైవేట్ టీచర్లపై ఇలాంటి వ్యాఖ్యలు చేసినా సొసైటీలో విద్యార్థుల భవిష్యత్తుకు ప్రైవేటు టీచర్లే బాటసగా నిలుస్తున్నారని పరోక్ష భావనను రేవంత్ రెడ్డి తెలియ చే సినట్లే...

అక్షర విజేత

# 21న పొంగులేటి ఉచిత కోచింగ్ క్యాంప్ ప్రారంభం

**అక్షర విజేత నేలకొండపల్లి** ఖమ్మం రూరల్ : పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగ అభ్యర్థులను రానున్న పోటీపరీక్షలకు సన్నద్ధం చేసే ఉద్దేశ్యంతో రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న పొంగులేటి శ్రీనన్న ఉచిత కోచింగ్ క్యాంప్ ను ఈ నెల 21న బుధవారం ప్రారంభిస్తున్నట్లు.. పొంగులేటి కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉచిత కోచింగ్ క్యాంప్ కు సంబంధించిన గోడపత్రికను.. క్యాంపు కార్యాలయంలో రైట్ ఛాయిస్ చైర్మన్ మెండెం కిరణ్ తో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం బైపాస్ రోడ్ లో ఉన్న రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఆగస్ట్ 21న ఉదయం 9గంటలకు మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా కోచింగ్ క్యాంప్



ప్రారంభమౌతుందని ఆయన తెలియజేశారు. ఇంకా పేరు నమోదు చేసుకోని అభ్యర్థులు ఎవరైనా ఉంటే 8985096699 ఫోన్ నెంబర్ కు వాట్సప్ లో తమ పేరు, ఫోన్ నెంబర్, గ్రామం, మండలం వివరాలను నమోదు చేసుకోవాలని దయాకర్ రెడ్డి కోరారు.

# కలెక్టర్ గారు మా మున్సిపాలిటీ చూడండి

**మున్సిపాలిటీ కమిషనర్ గత 15 రోజులుగా**

**లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు**

**ఒకటో వార్డు కౌన్సిలర్ దేవోజ్ తిరుమల సదానందం**

**అక్షర విజేత నర్సంపేట** నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ గత 15 రోజులుగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని నర్సంపేట మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందంనర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు గాను4 కోట్ల 20 లక్షల నిధులతో పనులు మున్సిపల్ లో తీర్మానం అయ్యి టెండర్ అయ్యి ఉన్నవి..కమిషనర్ లేక పనులు ఆగిపోతున్నాయనిఅదేవిధంగా మున్సిపల్ లో జరిగిన పనుల మీద పూర్తి వివరాలు మాకు గౌరవ కౌన్సిలర్లకు తెలియజేయాలని ఆర్టిఏ చట్టం కింద మున్సిపల్ అధికారులకు 31-07-2024 రోజున లెటర్ ఇవ్వడం జరిగింది.నేటికీ 18 రోజులు అవుతున్నది దానికి





సమాచారం కమిషనర్ లేనందున గౌరవ కలెక్టర్ ఆర్టిఏ కింద సమాచారం ఇవ్వాలని కోరుచున్నాము.గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపల్ లో హరితహారం %ఒ% బ్లీచింగ్ పౌడర్ %ఒ% పాగింగ్ మిషన్స్ మరియు జిరాక్స్ పేపర్స్ %ఒ% పేపర్ బెండెల్స్ %ఒ% కంప్యూటర్స్ మిషన్స్ %ఒ% టీ బిస్కెట్లు మీటింగ్ ఖర్చులు అని నానా విధాలుగా లక్షల్లో మున్సిపల్ నిధుల నుండి నాలుగు సంవత్సరాలుగా దుర్వినియోగం చేయడం జరిగింది..నర్సంపేట పట్టణంలో ఎక్కడ పని అక్కడే ఆగిపోయింది.. ఈరోజు చెత్తాచెదారం , పిచ్చి మొక్కలు ,మట్టి రోడ్లు, గుంతల మాయమై స్కూల్ పిల్లలు మరియు వాహనదారులు %ఒ% ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.కావున దయచేసి జిల్లా కలెక్టర్ చొరవ చూపి టెండర్ అయినా పనులను దసరా లోపు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని నర్సంపేట పట్టణ ప్రజల తరపున కోరుతున్నాము తిరుమల సదానందం తెలిపారు,

## కలకత్తా ఘటనకు నిరసనగా
## దేశవ్యాప్తంగా ఓపీ సేవలను బహిష్కరించిన మెడికవర్ హాస్పిటల్స్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కలకత్తా ట్రైనీ డాక్టర్ పై జరిగిన అఘాయిత్యానికి నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపునిచ్చిన సమ్మెకు మెడికవర్ హాస్పిటల్స్ పూర్తి మద్దతునిస్తూ శనివారం దేశవ్యాప్తంగా అన్ని మెడికవర్ ఆసుపత్రులలో ఓపీ సేవలను బహిష్కరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ ఇంచార్జి స్వామి మాట్లాడుతూ ఇలాంటి అమానవీయమైన సంఘటనతో దేశం విస్తుపోయింది . యావత్ భారతావని దిగ్భ్రాంతికి లోనయింది . ఈ సంఘటన అందరిని కలిచివేసిందని, అత్యంత హేయమైన ఈ ఘటనకు కారకులైన వారిని వెంటనే శిక్షించాలన్నారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ నేడు దేశమంతా ఏకమై సమైక్య గళం వినిపిస్తుందన్నారు. ఈ సంఘటన అత్యంత భాదాకరమైందనినారు. ఈ సంఘటనను పూర్తిగా ఖండిస్తూ బాధితురాలికి మద్దతునిస్తూ మా ఓపీ సేవలను బహిష్కరించామన్నారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఈ దారుణకి ఒడిగట్టిన వారిని శిక్షించాలని, ఆ బంగారు తల్లి ఆత్మ శాంతించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్, వైద్యులు యజ్ఞ, సందీప్ రావు, కృష్ణ ఆదిత్య, దత్తురాజ్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ పై వైద్య పరీక్షలు

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** నగరంలోని స్థానిక లకారం ట్యాంక్ బండ్ పై ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో ఖమ్మం కు చెందిన ప్రజలు వాకింగ్ చేస్తుంటారు. ఖమ్మం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం వాకర్లకు బిపి షుగర్ కు సంబంధించిన వైద్య సేవలు అందించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైద్యులు ఈ సేవలు అందించారు. దాదాపు 200 మందిని పరీక్షించి వారిలో పదిమందికి హై లెవెల్ షుగర్ ఉన్నట్లుగా గుర్తించారు. మరో 15 మంది అధిక రక్తపోటు ఉన్నట్లుగా గుర్తించారు. వారికి అవసరమైన మందులు ఇచ్చి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గెల్లా శ్రీరామ్, కోశాధికారి గోవిందరావు, ఆర్ సి లయన్ పూర్ణచంద్రరావు, లయన్ విశ్వేశ్వరరావు, గోవర్ధన్, దుర్గా నాగేశ్వరరావు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నెట్టింట్లో చెక్కర్లు కొడుతున్న వీడియో

**అక్షరవిజేత,పాపన్నపేట**పుట్టగానే తొలిసారిగా తమ




కొడుకుని ఇంట్లోకి ఆహ్వానం పలికే ఒక వీడియో నెట్టింట్లో లో చెక్కర్లు కొడుతుంది.హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను,దేశభక్తిని, చిన్నప్పటి నుండే పాటించేలా చిత్రీకరించిన వీడియో అందరినీ ఆకర్షిస్తుంది. అవ్యన్ రాజ్ యూట్యూబ్ ఛానల్ నుండి సనాతన ఎంట్రీ తో వచ్చిన ఈ వీడియో వైరల్ గా మారింది. ఈ కాలంలో పాశ్చాత్య సంస్కృతికి ప్రాధాన్యతను ఇచ్చే వీడియోలే ఎక్కువగా వస్తున్న తరుణంలో ఇలాంటి వీడియో రావడం అద్భుతమని నేటిజెన్లు కామెంట్ చేస్తున్నారు.

## ఆర్ అండ్ ఆర్ సెంటర్ ను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**అక్షర విజేత ధరూర్** జోగులాంబ గద్వాల జిల్లామంత్రి జూపల్లితో కలిసి గద్వాల నియోజకవర్గం ప్రాజెక్టుల పరిశీలనలో ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,పాగుంట ఆలయ మాజీ చేర్మెన్ కె.వెంకట్రామి రెడ్డి ఆధ్వర్యంలో నాగర్ దొడ్డి గ్రామ సిఫ్టింగ్ ఛార్జస్ గురించి,మరియు ఆర్ అండ్ ఆర్ సెంటర్ పలు అభివృద్ధి పనుల రోడ్లు, డ్రైనేజీలు,త్రాగునీరు,ప్లాట్లు రానివరికి ప్లాట్లు,స్కూల్, అంగన్వాడీసెంటర్,హెల్త్ సెంటర్,పంచాయతీ ఆఫీస్,ఆర్ అండ్ ఆర్ పలు అనేక అన్ని అభివృద్ధి పనుల గురించి అడగడం జరిగింది.వీలైనంత త్వరగా మన సిఫ్టింగ్ ఛార్జసు వేయిస్తానని మంత్రి ,ప్రభుత్వ సలహాదరు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ జి. ఊసేనమ్మ నర్సింహులు, జంగం పంపయ్య,శ్యామన్న,డ్రైవర్ కృష్ణ,చిన్నపాటి సత్యన్న, యూ.నర్సింహులు పాల్గొన్నాడం జరిగింది.

## ఎయిమ్ జిల్లా నాయకులు కాకర్ల సత్యంను పరామర్శించిన ఎయిమ్ నాయకులు.

**అక్షర విజేత: చింతలపూడి.**చింతలపూడి ఎయిమ్ జిల్లా నాయకులు కాకర్ల సత్యం మాస్టారి తండ్రి ఇటీవల గుండె పోటు తో మరణించడంతో దుఃఖం లో ఉన్న కుటుంబాన్ని ఓదార్చిన నాయకులు.ఈ లోకంలో జనన మరణాలు సాధారణమని వెంకటేశ్వరావు మంచి జీవితం జీవించారని,తన జీవిత కాలంలో చింతలపూడి పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించిన ఘనత ఆయనకే దక్కుతుంది అని వ్రాసే.ఆనంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పొడేటి రాంబాబు,భూపతి రమేష్, అందుగల పవన్, దేవరాజ్ మొదలగువారు పాల్గొన్నారు.



అక్షర విజేత

## హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

**సమాచార హక్కు పరిరక్షణ కమిటీ మండల కార్యదర్శి దార కుమారస్వామి**



**అక్షర విజేత దుగ్గొండి** పశ్చిమ బెంగాల్లో వైద్యురాలపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సమాచార హక్కు పరిరక్షణ కమిటీ దుగ్గొండి మండల కార్యదర్శి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారుకలకత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పై సభ్య సమాజం తలదించుకునే విధంగా అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్టివ్ అమలు చేయాలని కోరారు మహిళపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు నిత్యం ఏదో ఒకచోట మహిళలపై దాడులు జరుగుతున్న ప్రభుత్వాలు ఏమి పట్టనట్టు వివరిస్తున్నారని ఆయన విమర్శించారు కేంద్ర రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు విద్యార్థికుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు,

## రావికుంట చెరువు మత్తడి ధ్వంసం చేసిన వారిని వెంటనే శిక్షించాలని కోరుకుంటున్న కాట కుమారస్వామి

**అక్షర విజేత చెన్నారావుపేట**వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామము రావికుంట చెరువు సర్వేనెంబర్ 110 గల భూమి 23 ఎకరాల 15 గుంటల భూమి గత కొన్ని సంవత్సరాల నుండి హైకోర్టు యందు మరియు లోకాయుక్త కోర్టు కేసు ఉన్నప్పటికీ ఆ తీర్పు వచ్చేలోపు చెరువు శికం లో ఉన్న భూములు అక్రమంగా పట్టాలు చేసుకున్నదే కాకుండా నీరు నిలువ లేకుండా చేసి పంట సాగుకు అనుకూలంగా గత కొన్ని సంవత్సరాల నుండి చెరువులో శిఖం భూమిలో ఎత్తు మల్లు చేసుకుంటూ 23 ఎకరాల భూమిని రెండు ఎకరాలకు అన్యాక్రాంతం చేయడం జరిగింది ఇట్టి విషయంపై ఎమ్మార్వో తక్షణమే స్పందించి పూర్తి విచారణ చేపట్టి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి మరియు ఆర్డిఓ కార్యాలయం సమాచార హక్కు చట్టం ద్వారా త్వానికి నిర్వహించడానికి సెక్షన్ 2(జె)(1) ప్రకారం వారికి ఒకే ఎకురంపై రెండు సర్వే నెంబర్లు ఎలా వచ్చాయి ఏ అధికారి చేశాడు చెరువు శిఖం భూమిని పట్టా భూమిని అక్రమంగా చేసిందే కాకుండా చెరువులో ఉన్న చేపలను నీటిని ఆ చెరువుపై గ్రామంలో ఉన్న రైతులు మత్స్య శాఖ 100 కుటుంబాలు ఆ చెరువుపై ఆధారపడుతూ జీవనం గడుపుతూ ఉన్న వారిపై పట్టించుకునే నాధుడే కరువైనట్టు అక్రమాలు చేస్తూనే ఉన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒకపక్క ప్రభుత్వ భూములను కాపాడడానికి సీఎంరేవంత్ రెడ్డి ప్రభుత్వ భూములను అక్రమాలు చేసిన వారిపై కఠినమైన చర్యలు చేపట్టినప్పటికీ అనేకమంది ఎమ్మార్వోలను ఆర్డిఓ లను అక్రమంగా పట్టాలు చేసిన వారిపై సస్పెన్స్ వేటు మరియు జైలు శిక్షలు హైకోర్టు సుప్రీంకోర్టులో వేసినప్పటికీ వీరికి సహకరించిన ప్రభుత్వ అధికారులను తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం,



## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలు



**అక్షర విజేత వీపనగండ్ల:** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పాల్గొన్నటువంటి విద్యార్థులకు గ్రామపంచాయతీ అధికారులు ఇచ్చిన బహుమతులను జిహెచ్ఎం రాజా వర్ధన్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధికారులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు,బాల్ రాం తదితరులు అందరూ పాల్గొన్నారు.

## అలంకారప్రాయంగా మారిన తాగునీరు

**అక్షర విజేత అయిజ**ఇతర సౌకర్యాలు లేకపోయినా పర్లేదు.కనీస తాగునీటిని కల్పించండి. ప్రయాణికుల ఆవేదన.జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో తాగునీరు లేదు. అలంకారప్రాయంగా ఫిల్టర్ నీరు, అత్యధిక ఆదాయ వనురులు సమకూరుతున్న, ప్రజలకు సౌకర్యాలు మాత్రం..అందడం లేదు. బస్టాండ్ లో సీసీ రోడ్డు లేదు. తూతూ మంత్రంగా అప్పటికప్పుడు పనులు చేయడం విడిచిపెట్టడం, శాశ్వత పనులు ఇంతవరకు ఏమీ జరగలేదు. ఇక్కడి నుంచి రాయచూరుకు తెలంగాణ బస్సులు లేవు. కర్ణాటక బస్సులే దిక్కు. తాగే నీరు లేక సౌకర్యాలు లేక త్రాగునీటిని బస్టాండ్ బయట కొనుక్కుని తాగాల్సిన పరిస్థితి. దీని గురించి ఆర్టీసీ అధికారులు కానీ డిఎం గాని ఈ విషయాలు తెలిసిన తెలియనట్టు మిన్న కుండి పోతున్నారు. ఆదాయం వస్తుంది కదా, ఇబ్బంది వారు పడతారు మనకేంటి లే అన్నట్టు ఆర్టీసీ వారి తీరు, ఎన్నిసార్లు అధికారులతో విన్నవించుకున్న ఎటువంటి ఉపయోగం లేదని వాపోతున్నారు. కనీస సౌకర్యాలు కల్పించి కనీసం తాగునీరు మిగతా విషయాల పట్ల అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరిస్తారని ప్రయాణికులు ఆశిస్తున్నారు.



## రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

**నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష, మనమందరం దేశానికి రక్ష**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల, ఆక్స్వార్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అయ పాఠశాలల ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమాజంలో రక్షాబంధన్ కు ఉన్న విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. పురాణాలలో రాఖీ కి ఉన్న ప్రాముఖ్యతను తెలిపారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనిద్దరం దేశానికి, ధర్మానికి రక్ష అనే నినాదంతో రాఖీలను కట్టించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అప్పాల సమ్మయ్య, సి.హెచ్ జయప్రద ,స్వాగతిక డిగల్. మైకేల్ కుజుర్,జ్యోతి ప్రవక్కులు,సంగీత కుజూర్. చాందిని. సన అఫ్రిన్. మంజుల,రమ్య,సంధ్య. సమత,సుస్మిత,శైలజ, యువకులు నడిగొట్టు కిరణ్, తల్ల వంశీ, నము సంతోష్, సందవెని శ్రీనివాస్, పోతరవేని వంశీ, శ్రీరాముల లక్ష్మణ్, గట్టు విజయ్ తదితరులు పాల్గొన్నారు



## నవ వధువు వివాహానికి ఆర్థిక సహాయం చేసిన యేర్ల రాజశేఖర్ రెడ్డి

**అక్షర విజేత గజ్వేల్ :**సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలో శనివారం సిరిమిల్ల విజయ, కీర్తి శేషులు ప్రకాష్ కూతురు శ్రీలత వివాహానికి 20,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు యేర్ల రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి గత ప్రభుత్వ హయంలో ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందలేదని, గుంట వ్యవసాయ భూమి కూడా లేని నిరుపేద కుటుంబానికి ఒక డబల్ బెడ్ రూం కూడా బి ఆర్ ఎస్ నాయకులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు,గ్రామంలో నిరుపేదలకు నా వంతు సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుంది అందులో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీలత వివాహానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో, రాజశేఖర్ రెడ్డి మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు



## రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలి

**రైతుబంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు మల్లయ్య యాదవ్**

**అక్షర విజేత వీపనగండ్ల:**తెలంగాణ రాష్ట్రంలోని రైతులు వ్యవసాయం కోసం తీసుకున్న రుణాలను రైతులందరికీ రుణ మాఫీ చేయాలని మండల రైతు బంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలలో రైతు రుణమాఫీ కూడా ఉందని ఎన్నికలలో సమయంలో మాత్రం ఎలాంటి షరతులు పెట్టలేదని ఇప్పుడు మాత్రం రైతులకు రుణమాఫీ చెయ్యడానికి అనేక నియమ నిబంధనలు పెడుతున్నారని ఇది రైతులను మోసం చేయడమేనని అన్నారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా వ్యవసాయం కోసం రుణం తీసుకున్న ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు ఒకేసారి రుణమాఫీ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు చెప్పిన మాటలకు రుణమాఫీ అమలు చేస్తున్న దానికి సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు ఉందని అన్నారు. అర్హులైన రైతులకు రుణమాఫీ కావడంలేదని చాలామంది రైతులు బ్యాంకు చుట్టూ తిరుగుతున్నారని ప్రభుత్వమే చొరవ తీసుకొని అర్హులైన ప్రతి రైతు వివరాలు సేకరించి ప్రభుత్వం వెంటనే రైతులకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ రుణమాఫీ చెయ్యకపోతే రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని తెలిపారు.



అక్షర విజేత

# ప్రభుత్వ భూముల్ని కాపాడాలని తహసీల్దార్‌కు వినతి

**సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలి**

**మాజీ వార్డు సభ్యులు లింగంగౌడ్, భాస్కర్ రెడ్డి**

**చర్యలు తీసుకుంటామన్న తహసీల్దార్ రాధ-**



**అక్షర విజేత పటాన్చెరువు**ప్రభుత్వ భూములను కాపాడాలని అమీన్‌పూర్ మాజీ వార్డు సభ్యులు లింగంగౌడ్, పటోళ్ల భాస్కర్ రెడ్డి తహసీల్దార్ రాధకు వినతిపత్రం అందజేశారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబరు 783, 767 నంబర్లలో ప్రభుత్వ భూమిలో సర్వే చేసి హద్దులను నిర్ధారించాలని కోరారు. బీరంగూడలో శంభునిగుడి స్థలం సర్వే నంబరు 783లో 20 గుంటలు, 767లోని 3 గుంటల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని తెలిపారు. దీనిపై తహసీల్దార్ రాధ స్పందిస్తూ.. ప్రభుత్వ భూములను కాపాడుతామని హామీనిచ్చారు. ఆక్రమణలకు పాల్పడిన వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని తెలిపారు. ప్రభుత్వ భూములపై విచారణ చేయిస్తామని పేర్కొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన పూర్వపు విద్యార్థులు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామానికి చెందిన ఆటో రిక్షా నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్న రిక్షా కార్మికుడు అబ్దుల్ సలీం, క్యాన్సర్ గడ్డ వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్నా విషయం తెలుసుకున్న 1994-95 పదవ తరగతి పూర్వం విద్యార్థులు, స్నేహితులు కలిసి 27 వేల, 500 రూపాయల ఆర్థిక సాయం అందించారు. పూర్వపు విద్యార్థులు, స్నేహితులు, పి. రాజ్ కుమార్, బి. సతీష్, కే. రవీందర్, సి. హెచ్. రామకృష్ణ, ఎల్. రాజేశ్వర్, పి.సంతోష్, అశోక్ సాయిరాం దేవానంద్, ప్రభాకర్, సాయన్న, పందరి ఆంజనేయులు, వసంత రాణి లు కలిసి ఆర్థిక సాయం అందజేశారు. ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్న అబ్దుల్ సలీం క్యాన్సర్ గడ్డ వ్యాధికి గురికావడం, రాష్ట్రాలకు సైతం వెళ్లి చికిత్సలు చేయించుకున్నప్పటికీ, నయం కావడం లేదని పూర్వపు విద్యార్థులు, స్నేహితులు పేర్కొన్నారు. అతి నిరుపేద కుటుంబానికి చెందిన ఆటోరిక్షా నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్న అబ్దుల్ సలీం క్యాన్సర్ వ్యాధికి గురికావడంతో, దాతలు, పలు వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని పూర్వపు విద్యార్థులు, స్నేహితులు కోరారు.

# అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కి వివాహ ఆహ్వానం

**అక్షర విజేత గద్వాల్ టౌన్** ప్రెసిడెంట్,చేనేత సహాకార సంఘం,అయిజ గడిగె సిద్ధిరామప్ప కర్నూల్ లోని ఈ నెల 22 తారీఖున జరిగే గడిగె సిద్ధిరామప్ప కుమార్తె వివాహ వేడుకకు హాజరు కావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి,నాగేశ్వర్ రెడ్డి,పుల్లూరు రఘురెడ్డి,తిమ్మారెడ్డి,తదితరులు ఉన్నారు

# ఘనంగా,విజయవంతంగా జరిగిన యస్.యఫ్.ఐ,డి.వై.యఫ్.ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక జిల్లా సదస్సు

**సదస్సులో పాల్గొన్న వైద్యులు, సైకాలజిస్టులు ,అధికారులు ప్రముఖులు, ఉపాధ్యాయులు.**

**అక్షర విజేత ఖమ్మం :-**డ్రగ్స్,మాదక ద్రవ్యాల రహిత తెలంగాణ కోసం అందరు ఐక్యం అవుదామని ఉపాధ్యాయ యమ్.యల్.సిఅలుగుగుబెల్లి.నర్సిరెడ్డి పిలుపునిచ్చారు.తల్లితండ్రులు పిల్లలను డ్రగ్స్ కి అలవాటు కాకుండా జాగ్రతలు తీసుకోవాలనీ ప్రొవిబిషన్ ఎక్సైంజ్ ఇన్సెక్టర్ బి.కృష్ణ వెల్లడించారు.డ్రగ్ డి ఎడిక్షన్ సెంటర్స్ విస్తృతంగా ఏర్పాటు చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్న.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.యస్.యఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ.నాగరాజు, డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ లు మాట్లాడుతూ డ్రగ్స్ కి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని వారు తెలిపారు.ప్రాణాలకు ప్రమాధకరంగా మారిన డ్రగ్స్ మాదక ద్రవ్యాలను వాడకండనీ ప్రముఖ వైద్యులు సైకాలజిస్ట్ యం.సతీష్ బాబు,సి.భారవి,ఫిజియోథెరపీస్ట్ కే.అనిల్ అన్నారు.డ్రగ్స్ నియంత్రణకు అవగాహనే ఆయుధం అన్ని యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ చేస్తున్న కృషి ఆభినందనీయం అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల జిల్లా అధ్యక్షుడు శేషగిరి రావు,ట్రస్మా రాష్ట్ర,జిల్లా నాయకులు కరస్పాండెంట్స్ పిలుపునిచ్చారు.డ్రగ్స్ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా సదస్సు జిల్లా కార్యదర్శులు షేక్.బసీరుద్దీన్,తుడుం.ప్రవీణ్. అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఘనంగా,విజయవంతంగా జరిగిన యస్.యఫ్.ఐ,డి.వై.యఫ్.ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక జిల్లా సదస్సు జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఖమ్మం,నల్గొండ,వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ యమ్.యల్.సి అలుగుగుబెల్లి.నర్సిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స్ మాదక ద్రవ్యాల వాడకం రోజురోజుకి పెరిగిపోతున్నాయని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సిరియస్ గా తీసుకోవడం అభినందనీయం అన్ని ప్రజలంతా ఐక్యంగా మాదక ద్రవ్యాలను తరిమికొట్టి డ్రగ్స్ రహిత తెలంగాణను నిర్మిద్దాం అన్ని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం ప్రొవిబిషన్ ఎక్సైంజ్ ఇన్సెక్టర్ బి.కృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ మాఫీయా ప్రధానంగా విద్యార్థులను,యువకులను టార్గెట్ చేస్తూ చాక్లెట్స్ లో పెట్టీ వ్యాపారం చేస్తున్నారని,తల్లితండ్రులు అప్రమత్తంగా ఉండాలని




ఎవరైనా డ్రగ్స్ కి బానిస అయితే మాకు సంప్రదించాలని కౌన్సిలింగ్ చేస్తామని వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.యస్.యఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ.నాగరాజు, డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల్లో యంటి డ్రగ్ కమిటీలను వేయాలని,డ్రగ్ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా రాజకీయాలకు,సంఘాలకు వ్యక్తులకు పోరాడాలని,అందుకు విద్యాసంస్థలు అధికారులు,ప్రభుత్వం సహకరించాలని వారు తెలిపారు.ప్రైవేట్ జూనియర్ కళాశాలల జిల్లా అధ్యక్షుడు శేషగిరి రావు,ట్రస్మా రాష్ట్ర,జిల్లా నాయకులు కరస్పాండెంట్స్ రామ్ చందర్ రావు, శేషిదర్ రెడ్డి,మతిన్,భాస్కర్,అశోక్ రెడ్డి, యోగి లు మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణకు అవగాహనే ఆయుధం అన్ని ,యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ చేస్తున్న కృషి ఆభినందనీయం అన్ని ఇలాంటి కార్యక్రమాలకు ప్రైవేట్ విద్యాసంస్థలు నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని వారు అన్నారు.యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శులు షేక్.బసీరుద్దీన్,తుడుం.ప్రవీణ్. లు మాట్లాడుతూ

భవిష్యత్ లో డ్రగ్స్, మధక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలలో అవగాహన సదస్సులు నిర్వహిఇస్తామని,జిల్లా సదస్సుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్,యం.ప్రభాకర్, ఆయా సంఘాల జిల్లా నాయకులు చింతల.రమేష్,సంగీత,సత్య,సుజాత,శీలం.వీరబాబు,సత్తెనపల్లి.నరేష్, కొంగర.నవీన్,ముత్తరావు,ఉపేందర్ నాయక్,కూరపాటి.శ్రీను,సాయి,ప్రేమ్ కుమార్,వెంకటేష్,వరుణ్, తాటి.వెంకటేశ్వర్లు,మురళి,పాషా,వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్, హరీష్ రావులు కాంగ్రెస్ పై విమర్శలు చేయడం వారి అవివేకానికి నిదర్శనం

**-రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి**

అక్షర విజేత, నిజామాబాద్ సిటి : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు దశలవారీగా రుణమాఫీ చేస్తుంటే ఓర్వలేక బిఆర్ఎస్ నేతలు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు తమపై విమర్శలు చేయడం వారి అవివేకానికి నిదర్శనమని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలోఅప్పటి బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు, రైతులకు ఏ విధంగా ఎలాంటి సహాయం చేయకపోగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలలోనే అర్హులైన రైతులందరికీ బ్యాంకుల ద్వారా రుణమాఫీ అందిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని ఆయన అన్నారు. ఇవన్నీ మరిచి ప్రజల్లో గందరగోళం రేపేందుకు ప్రభుత్వంపై లేనిపోని అబ్బదాలతో కాలం గడుపుతున్నారని ఆయన విమర్శించారు. ఏ ప్రభుత్వం చేయనీ విధంగా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ అందించడమే కాకుండా వారు పండించిన పంటలకు కూడా సరైన మద్దతు ధర కల్పిస్తున్నామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీపై, సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శించే హక్కు ఆ పార్టీ వారికి లేదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్, నగర అధ్యక్షులు కేశవేణు, కిసాన్ ఖేత్ జిల్లా అధ్యక్షులు ముప్పా గంగారెడ్డి, సీనియర్ నాయకులు నరాల రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.



# రుణమాఫీ అయ్యింది సగం మాత్రమే

**మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి**

**అక్షర విజేత మహేశ్వరం**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహేశ్వరం నందు 799 మంది రైతులు రూ. 4.97,28,432/- అక్షరాల "నాలుగు కోట్ల తొంబై ఏడు లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల ముప్పై రెండు రూపాయలు" రుణం తీసుకోగా,మొదటి విడతలో 284 మంది రైతులకు రూ.1,40,00,000/- అక్షరాల "ఒక కోటి నలబై లక్షల రూపాయలు మాత్రమే రుణ విముక్తి కలిగింది.రెండో విడతలో 123 మంది రైతులకు రూ.88,00,000/- అక్షరాల"ఎనభై ఎనిమిది లక్షల రూపాయలు" మాత్రమే రుణ విముక్తి కలిగింది.మూడో విడతలో 49 మంది రైతులకు రూ.35,16,926/- అక్షరాల "ముప్పై ఐదు లక్షల పదహారు వేల తొమ్మిది వందల ఇరవై ఆరు రూపాయలు" మాత్రమే రుణ విముక్తి కలిగింది.ఇప్పటివరకు మాఫీ అయిన రుణం కాస్త మిత్తి కలుపుకొని రూ. 2,63,16,926/- అక్షరాల రెండు కోట్ల అరవై మూడు లక్షల పదహారు వేల తొమ్మిది వందల ఇరవై ఆరు రూపాయలు" మాత్రమే మొత్తం రుణంతో పోల్చితే వచ్చింది సగం కూడా కాదు.ఇంకా రుణమాఫీ కానీ రైతులు 343 మంది ఉన్నారు దాదాపుగా రూ.2,50,00,000/- అక్షరాల "రెండున్నర కోట్ల రూపాయలు కావల్సి ఉంది.ఇది మా మహేశ్వరం పిఏసిఏస్ పరిస్థితి.కాడమోని ప్రభాకర్ పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ మహేశ్వరం మండలం



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# విద్యార్థిని విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కావొద్దు

**సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పన**

**అక్షర విజేత గజ్వేల్ :**మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మహిళల కు ఉన్న రక్షణ చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్తు అంతా బాగుంటుందని విద్యార్థులకు వివరించారు.మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం అని మహిళల భద్రత మా ముఖ్య బాద్యత అని అన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అని, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు , ఏఎస్ఐ,మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్ రాంచంద్రారెడ్డి, మర్కుక్ పోలీస్ సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# రామాలయంలో ఘనంగా వరలక్ష్మి వ్రతం




**అక్షరవిజేత కోదాడ**కోదాడ మండలం రామలక్ష్మీపురం గ్రామంలో శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో దేవాలయం చైర్మన్ అన్నం చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పూజారి మురళీకృష్ణ ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం కుంకుమ పూజ ఘనంగా చేయడం జరిగినది ఈ సందర్భంగా శ్రావణమాస వరలక్ష్మి వ్రతం కు మహిళలు భక్తురాలు అత్యధికసంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# భవన నిర్మాణ కార్మికులకు ఇతర రాష్ట్రాల మాదిరిగా సదుపాయాలు కల్పించాలి

**భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్**

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం మండల కేంద్రంలో మహేశ్వరం మండల్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మహేశ్వరం అడ్డాలో కూలి రేట్ల బోర్డును ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామ్మోహన్,మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో భవన నిర్మాణ కార్మికులకు ద్విచక్ర వాహనాలు పెన్షన్ సబ్సిడీతో పరికరాలు ప్రభుత్వ రంగ సంస్థలలో పని కల్పించడం లాంటి చర్యలు చేపడుతుంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు ఇవేవీ పట్టించుకోకుండా సెస్సు ద్వారా వస్తున్న డబ్బులను దారి మళ్ళించి అనేక రూపాలలో ప్రభుత్వం ఉపయోగిస్తూ అన్యాయం చేస్తున్నారని అన్నారు గతంలో రోడ్డు నిర్మాణాలు పార్కు నిర్మాణాలు ఎమ్మెల్యేల జీతాలకు ఉపయోగించినట్టుగానే ఈ ప్రభుత్వం కూడా ఈ నిధులను దారి మరణించే కుట్ర చేస్తుందని అన్నారు సంక్షేమ బోర్డులు భవన నిర్మాణ కార్మికులు చేరి అందులో ప్రమాదవశాత్తు మరణించిన అంగవైకల్యం జరిగిన వివాహాలు. రెండు కాన్పులకు నిధులు ఇలాంటి సదుపాయాలు పొందాలని కార్మికులకు పిలుపునిచ్చారు కార్మిక శాఖ అధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించి సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు ఇతర రాష్ట్రాల కార్మికులు ఈ ప్రాంతంలో పనిచేస్తున్నారని వారందరూ సంఘంలో చేరి సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే లబ్ధి పొందాలని కోరారు సిఐటియు జిల్లా కోశాధికారి జి కవిత జిల్లా ఉపాధ్యక్షులు అలువాల రవికుమార్ మండల కన్వీనర్ శేఖర్ లో మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మహేశ్వరం ప్రాంతంలో కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం సిఐటియు కృషి చేస్తుందని అన్నారు కార్మికులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ పోరాటం చేస్తున్నామని అన్నారు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు స్వర్ణగంటి చంద్రయ్య జోరల శ్రీశైలం మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాలకు గురైన సమయంలో కార్మికులు మృతి చెందిన సందర్భంలో వారి కుటుంబాల కండగా ఉంటూ సమాజ సేవ చేస్తున్నామని అన్నారు కార్మికులందరినీ ఐక్యం చేస్తూ హక్కుల కోసం పోరాటంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో కటికల శంకర్ కానాపురం చెన్నయ్య కానాపురం రాజు పేయ్యల రవి జి రాములు, ప్రకాష్ డి యాదగిరి పైజుల్ల ఒగ్గు మల్లేష్ పర్వతాలు కన్నయ్య తిరుపతయ్య అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు




# ప్రతి కార్యకర్తకు అండగా నేనుంటా ఎమ్మెల్యే జారే

**మండలంలో పర్యటించి కార్యకర్తలకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**



**అక్షర విజేత అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పోలిశెట్టి కృష్ణకుమారి.భర్త విశ్వేశ్వరరావు. అనారోగ్యంతో బాధపడుతు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నా వారిని పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని మీకు అండగా నేను ఉంటా అని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, జూపల్లి ప్రమోద్. నంద్రు రమేష్. ఫణి. స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు,తదితరులుపాల్గొన్నారు.

# రామ్ సాగర్ బీసీ భవన నిర్మాణ ప్రారంభోత్సవానికి వ్యతిరేకంగా కొమురవెల్లి బిఆర్ఎస్ పార్టీ నిరసన

**అక్షర విజేత, కొమురవెల్లి:** కొమురవెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రిక మిత్రుల సమావేశంలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామాల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించడం జరిగింది. వాటిలో భాగంగానే రామ్ సాగర్ గ్రామానికి 12 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. దానికి బీసీ భవనం నిర్మాణం కొరకు ఉపయోగించడం జరిగింది పనులు త్వరగా పూర్తి కాకపోవడం వలన కొంత ఆలస్యం అయింది గత ప్రభుత్వంలో పూర్తిచేసిన పనిని ఇప్పుడు ఉన్న అధికార పార్టీ నాయకులు ఎలాంటి ప్రోటోకాల్ లేకున్నా వేరే మండల నాయకులు కూడా వచ్చి రామ్ సాగర్ గ్రామ బీసీ భవనాన్ని ప్రారంభించడాన్ని బిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. శనివారం రోజున అధికారికంగా స్థానిక ఎమ్మెల్యే జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించవలసి కానీ ఒకరోజు ముందే అధికార మదంతో కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ నాయకులు ఎలాంటి ఫోటో కాల్ లేకున్నా ప్రారంభించారు. రాజకీయంలో గెలుపోవటంలో సహజం కానీ వీళ్ల కొత్త బిచ్చగానికి పొద్దు ఎరగదు అనే ధోరణిలో వ్యవహరిస్తున్నారు గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కూడా ఏ ఒక్కరోజు కూడా అధికార దుర్వినియోగం చేయలేదు కేవలం ఎనిమిది నెలల్లోనే ఇలాంటి వికృత శస్టలు చేస్తున్న నాయకుల్లారా ఖబర్దార్ అని హెచ్చరిస్తున్నాం అలాగే ఈ మండలంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారికి ప్రీతిప్రాయమైనది పసుపు బండారి కనుక ఈ ఈ మండలంలో ఇకనుంచి అధికార పార్టీ వాళ్ళు అయినా అధికారులైన అధికార దుర్వినియోగం పాల్పడితే పసుపు బుక్కు లో పేర్లు రాయడం జరుగుతుంది. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్కొక్కరిని ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదు కనుక జాగ్రత్తగా ఎవరి బార్బీ వారు చేసుకుంటే అందరికీ మంచిది అని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గీస బిక్షపతి, మాజీ జడ్పిటిసి సిలువేరు సిద్ధప్ప, మాజీ ఎంపీపీ కీర్తన కిషన్, మాజీ వైస్ ఎంపీపీ రాజేందర్ రెడ్డి, మాజీ టెంపుల్ డైరెక్టర్ ముత్యం నర్సింలు, సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్, బుడుగే గురువయ్య గౌడ్, మకిలి కనకయ్య, కొమురవెల్లి మాజీ గొల్లపల్లి కిష్టయ్య, ఉపసర్పంచ్ కొండ శ్రీధర్, కనకమల్లేశం, పశ్చిమండ్ల వెంకటేశం, బూరుగు వెంకటేశం, బుడిగి రమేష్ గౌడ్, నాగమల్ల సత్యం, అక్కెనపల్లి నరేందర్ రెడ్డి, కృష్ణ, శ్రీకాంత్, ఆంజనేయులు, బుడిగె రమేష్ గౌడ్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఘనంగా డాక్టర్ విలియం కేరి 263 వ జయంతి ఉత్సవాలు

**అక్షరవిజేత కోదాడ**స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో బాప్టిస్ట్ మిషనరీ డాక్టర్ విలియం కేరి 263 వ జయంతి యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ కోదాడ నియోజకవర్గం అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య మాట్లాడుతూ విలియం కేరి 1793లో ఇండియా మిషనరీ గా వచ్చేసి 40 భాషలు నేర్చుకొని 42 భాషల్లో బైబిల్ తర్జుమా చేశారు అనేకమైన సంస్కరణలు జరిగించి భారత దేశంలో ప్రభుత్వం పేరుగాంచారు వారి పేరు మీద 1993లో భారత ప్రభుత్వం వారి సేవలను గుర్తించి పోస్టల్ స్టాంపును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు జి ఆర్ అబ్రహం శ్రీనివాస గౌడ్ సుందర్ రావు రాజేష్ డేనియల్ ప్రభుదాస్ నెహెమ్యా మత్తయి మోజస్ రాంబాబు సురేష్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు



# మంత్రి శ్రీధర్ బాబుకు స్వాగతం పలికిన బండారు శ్రీకాంత్ రావు

అక్షర విజేత గజ్వేల్: రాష్ట్ర ఐటీ, శాసనసభా వ్యవహారాల



శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అమెరికా పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకుని సెక్రటేరియెట్ కు వచ్చిన సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు.లి మర్యాదపూర్వకంగా కలిసి, స్వాగతం పలికారు. అమెరికా నుంచి భారీ పెట్టుబడులు తీసుకువచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను తీసుకురావడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు విజయవంతమయ్యారన్నారు. త్వరలోనే పెట్టుబడులు ఫలాలు తెలంగాణ యువతకు దక్కుతాయని, ఉపాధి అవకాశాలు మెరుగుపడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ యువతీ, యువకుల తరపున సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహేశ్వరం పట్టణానికి మహార్దశ

ట్రాఫిక్ నియంత్రణకు బైపాస్ రోడ్డు

భూసేకరణ కోసం రైతులతో మాట్లాడుతా : కేఎల్ఆర్



అక్షర విజేత మహేశ్వరంమహేశ్వరం పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు బైపాస్ రోడ్డు వేయాలని స్థానికులు.. కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కోరారు. వెంటనే స్పందించిన కేఎల్ఆర్.. రోడ్డు మార్గం ఏర్పాటుకు భూ పరిశీలన చేశారు. రైతులతో మాట్లాడి బైపాస్ రోడ్డు వేసేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా బైపాస్ రోడ్డు వేసేందుకు కృషి చేస్తానని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.శివగంగా ఆలయం, దర్గా వల్ల రోడ్డు విస్తరణకు అడ్డంకులు ఏర్పడ్డాయి. మహేశ్వరం దినదినాభివృద్ధి చెందుతుండటం వల్ల బైపాస్ రోడ్డు వేయటమే శరణ్యమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, సహా మహేశ్వరం మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ సరిత తిరుపతయ్య ఇంటికి మంత్రి జూపల్లి కృష్ణారావు

అక్షర విజేత గద్వాల్ టౌన్ గద్వాల నియోజకవర్గంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి ప్రాజెక్టుల పర్యటనకు వెళ్తున్న కాన్వాయ్ ని అడ్డుకున్న గద్వాల నియోజకవర్గ సరిత వర్గ కాంగ్రెస్ నాయకులు...గద్వాల పట్టణం చింతలపేట దగ్గర మంత్రి జూపల్లి కాన్వాయ్ పైకి ఒక్కసారిగా దూసుకు వచ్చిన కాంగ్రెస్ నాయకులు.మాజీ జడ్పీటిసి సరిత ఇంటికి వచ్చేవరకు కన్వాయ్ అడ్డుకుంటామని పోలీసులతో వాగ్వివాదానికి దిగిన కాంగ్రెస్ నాయకులు.చివరకు మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ నాయకులు సరిత ఇంటికి వస్తానని చెప్పడంతో వెనక్కి తగ్గారు

# చేసేదే చెప్తాం-చెప్పిందె చేస్తాం

ఇచ్చిన మాటకు కట్టుబడి ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో

ఒకేసారి 2 లక్షల రైతు రుణ మాఫీ చేశాం

రైతన్నలు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు.

పౌర సరఫరాశాఖ నీటిపారుదల

శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



అక్షరవిజేత కోదాడఅర్హత ఉన్న ప్రతి కుటుంబానికి 2 లక్షల రూపాయల రుణ మాఫీ వర్తింపు నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహారం మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిచేసేదే చెప్తాం చెప్పిందే చేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి స్వాతంత్ర్య భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేసి చూపించాం అని రాష్ట్ర నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం కోదాడ లో కాశినాథం పంక్షన్ హాల్ నందు కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గాలకి సంబంధించి రెండు లక్షల రైతు రుణ మాఫీ పై రైతులకి సందేహాలను నివృత్తి చేయుటకు నిర్వహించిన సమావేశం లో కోదాడ శాసన సభ సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పాల్గొన్నారు.ఎవరికైనా రుణ మాఫీ కాకపోతే సంబంధిత ఏ ఈ ఓ లను , మండల వ్యవసాయ అధికార్లను కలిసి మీ ఆధార్ కార్డు నెంబర్లు ఇచ్చి పరిశీలించుకోవాలని మంత్రి తెలిపారు. 2 లక్షల రుణం వరకు రైతుల పక్షాన ప్రభుత్వమే బ్యాంక్ లకు కడుతుందని, 2 లక్షల కి ఎక్కువ రుణం ఉంటే ఎక్కువ ఉన్నది రైతు కట్టిన వెంటనే ప్రభుత్వం 2 లక్షలు బ్యాంక్ లో వేస్తుందని, రుణ మాఫీ కానీ వారు, రెండు లక్షల పైన ఉన్న వారు ఏమైనా సందేహాలు ఉంటే ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్ ని చూసుకొని అధికారులను కలవాలని మంత్రి తెలిపారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తాం అని ఎ రైతు అధైర్య పడవద్దని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో 3 విడుతలలో ఎవరికైనా రుణ మాఫీ కాకపోతే క్లస్టర్ లో %ూజుూ% లు,మండలంలో %ూూ% లు అందుబాటులో ఉంటారని వారికి లాగిన్ లు ఇవ్వటం జరిగిందని మీ ఆధార్ కార్డు నెంబర్ చెప్పితే సంబంధిత లోన్ వివరాలు తెలియపరుస్తారని అవసరం అయితే ప్రింట్ కూడా ఇస్తారని కలెక్టర్ తెలిపారు. రుణ మాఫీ వ్యక్తుల వివరాలు తప్పుగా నమోదు అయి ఉంటే వారికి మాఫీ కాలేదని వాటిని సరిచేసుకోవచ్చు అని కలెక్టర్ అన్నారు. కొంత మంది రైతుల వివరాలు నమోదు కాలేదని, ఆధార్ కార్డు నెంబర్లు తప్పు ఉన్న, ఆధార్ కార్డు లో పేరు అలాగే పాస్ బుక్ లో పేర్లు తప్పు ఉంటే వివరాలు సరిగ్గా జతపడలేదని చూపిస్తుందని అలాంటి వారు పేర్లు సరి చేసుకొని వ్యవసాయ అధికారులను కలిస్తే వారి లాగిన్ లో రుణ మాఫీ కి అప్లై చేయవచ్చు అని కలెక్టర్ తెలిపారు.రేషన్ కార్డు లేని వారు వ్యవసాయ అధికారులను కలిస్తే వారే మీ ఇంటికి వచ్చి మీ కుటుంబానికి సంబందించిన ఆధార్ కార్డు నెంబర్లు తీసుకొని వారి లాగిన్ ద్వారా వారి లోన్ వివరాలను పరిశీలించి ఒక కుటుంబంగా పరిగణించి కుటుంబానికి 2 లక్షల వరకు రుణ మాఫీ చేయటం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రుణ మాఫీ చేయటం జరుగుతుందని, తదుపరి రైతులు రుణమాఫీ కి సంబందించిన పలు సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇస్తు రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.ఇంకా ఏమైనా రుణ మాఫీ కి సంబంధించి సందేహాలు ఉంటే జిల్లా అధికారులు రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదిక పంపిస్తారని వారి చూచనలతో తదుపరి రుణ మాఫీ చేయటం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గాల వ్యవసాయ అధికారులు,రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గజ్వేల్ పట్టణంలో ప్రభుత్వ ప్రైవేటు డాక్టర్లు నిరసన

అక్షర విజేతగజ్వేల్ : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు శనివారం గజ్వేల్ లో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు, ఉద్యోగులందరూ, ఆస్పత్రుల సిబ్బందితో కలిసి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నుంచి ఇందిర పార్క్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సాయికిరణ్ మరియు డాక్టర్లు మాట్లాడుతూ కోల్ కత్తా ఘటన జరిగి వారం రోజులు గడుస్తున్న నిందితులను పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అమానుషమని, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన వ్యక్తులను వేరే దేశాలలో చట్టాలు కఠినంగా ఉండి నిందితులను 24 గంటల గడువుకు ముందే శిక్షిస్తున్నారని, అదేవిధంగా భారతదేశంలో కూడా అమలు చేయాలని వారు కోరారు. వైద్య వృత్తిలో ఉండి సమాజ సేవ కోసం పరితపించే మాకు దేశంలో రక్షణ కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కఠినమైన చట్టాలను తీసుకువచ్చి, నిందితులను వెంటనే శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ఈ కార్యక్రమంల డాక్టర్ రాము, డాక్టర్ శ్రీధర్, మహిపాల్, రాజేష్, మల్లయ్య, నాగ మున్నయ్య, డాక్టర్ జ్యోతి, సుజాత, నవ్య, ఐఎంఏ డాక్టర్లు మరియు నర్సింగ్ సూపర్ ఇండెంట్, నర్సింగ్ ఆఫీసర్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




# ఉత్తమ అవార్డు లభించడంతో మరింత బాధ్యత పెరిగింది

అక్షర విజేత, మోర్తాడ్ : మోర్తాడ్ మండల తాసిల్దారులగా విధులు నిర్వహించడం, మోర్తాడ్ మండల ప్రజల, ప్రజా ప్రతినిధుల, నాయకుల, తోటి రెవెన్యూ అధికారుల సహాయ సహకారాలతో జిల్లా కేంద్రంలోని పేరెట్ గ్రౌండ్లో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పూరస్కరించుకొని ఈ సందర్భంగా బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, ప్రస్తుత రాష్ట్ర మినరల్ వాటర్ చైర్మన్ ఈరవత్రి అనిల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ హనుమంతు, జిల్లా సిపి చేతుల మీదుగా ఉత్తమ మోర్తాడ్ గా అవార్డు అందుకోవడం జరిగిందని తాసిల్దార్ ఎన్. సత్యనారాయణ తెలిపారు. ఈ ఉత్తమ అవార్డు లభించడం పట్ల మరింత బాధ్యతలు పెంచిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రతి ఒక్కరికి అందించేలా మరింత కృషి చేస్తానని మోర్తాడ్ తాసిల్దార్ ఎన్. సత్యనారాయణ అన్నారు. ఈ అవార్డు లభించడం మోర్తాడ్ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, తోటి కార్యాలయంలోని అధికారులు, సిబ్బందికి దక్కుతుందన్నారు. ఇదేవిధంగా అందరూ సహకరిస్తే మరింత మండల ప్రజలకు సేవ చేస్తూ తన వంతు కృషి చేస్తానని మోర్తాడు మండల తాసిల్దార్ ఎన్. సత్యనారాయణ స్పష్టం చేశారు. ఉత్తమ అవార్డు లభించడం సహకరించిన ప్రతి ఒక్కరికి, మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



అక్షర విజేత

# పూర్తిస్థాయిలో రైతులకు రెండు లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలి

**-మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

**అక్షర విజేత, మోర్తాడ్ :** ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామి మేరకు పూర్తిస్థాయిలో రైతులకు రెండు లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల క్రాస్ రోడ్డు వద్ద 63వ జాతీయ రహదారిపై ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీని, ప్రతి ఒక రైతు కుటుంబానికి ఎలాంటి నిబంధన లేకుండా అందించాలంటూ రాస్తారోకో, ధర్నా, నిరసన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో, రైతులతో నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీలో ఉన్న లోపాలను తొలగించి ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అందించాలని ఆయన ప్రభుత్వన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకకాలంలో ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి రేషన్ కార్డులో పేర్లు కలిగి ఉండాలని, ఆధార్ కార్డు కలిగి ఉండాలని, 2023 డిసెంబర్ 8వ తేదీలోపు తీసుకున్న వారికే రుణమాఫీ వస్తుందని, రేషన్ కార్డు లేని రైతులకు, ఆధార్ కార్డు లేని రైతులకు, లేదా ఏదైనా లోపాలు ఉన్న రైతులకు రుణమాఫీ వర్తింప చేయకుండా, రైతులను మోసం చేసి, నిబంధనలు పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కొందరు అమాయక రైతులు ఒక ఎకరం, రెండు ఎకరాలు ఉన్న చిన్న, సన్న, కారు రైతులు 70,000 లోపు రుణమాఫీ తీసుకొని, మళ్లీ బంగారం పెట్టి మరో 70వేలు, లక్ష రూపాయలు రుణమాఫీ తీసుకున్నారని అన్నారు. రైతులకు సైతం రెండు లక్షలు రుణమాఫీలో ఇలాంటి అమాయక రైతులకు ఎలాంటి నిబంధన లేకుండా బంగారంపై తీసుకున్నా రుణమాఫీని సైతం 2 లక్షలు రుణమాఫీలో అందించాలన్నారు. రుణమాఫీలో నిబంధనలు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడతలుగా రుణమాఫీ చేసినప్పటికీ 40 శాతం మంది రైతులకే రుణమాఫీ జరిగిందన్నారు. మిగతా 60 శాతం మంది రైతులకు రుణమాఫీ చేయకుండా, రెండు లక్షల రైతు రుణమాఫీ చేశామని సంబరాలు జరుపుకోవడం విడ్డురంగా ఉందన్నారు. రైతులను మోసం చేసి సంబరాలు జరుపుకుంటే రైతులు చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు. ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే అర్హులైన రైతు రుణమాఫీ తీసుకున్న రైతులు 47 వేల 70 మంది రైతులు ఉన్నారని ఆయన అన్నారు. 47 వేల పైచిలుకు రైతులు రుణమాఫీ పొందాల్సి ఉండగా,



కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడతల్లో ఇప్పటివరకు ఒక బాల్కొండ నియోజకవర్గం లోని 15 వేల రైతులకు రుణమాఫీ చేసి ఇంకా 31వేల రైతులు రైతు రుణమాఫీ అందనివారు ఉన్నారని అన్నారు. దీన్ని బట్టి చూస్తే రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు సగం మంది కూడా మూడు విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ కాలేదని ఆయన మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి నిబంధనలులేకుండా బంగారంపై గాని, క్రాప్ లో ద్వారా గాని తీసుకున్న రెండు లక్షల లోపు కలిగిన ప్రతి రైతుకు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేసి అందించాలన్నారు. రైతు రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, రైతు రుణమాఫీ ప్రతి కుటుంబానికి అందించకుంటే, రుణమాఫీ జరిగే వరకు రైతుల ఆధ్వర్యంలో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. అన్నదాతలను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రైతులకు క్షమాపణలు చెప్పాలన్నారు. అమాయక రైతులు చిన్న, సన్న కారు రైతులు బ్యాంక్ నిబంధన మేరకు 70వేల రుణాలు అందించారని, ఇవి సరిపోకపోవడంతో బ్యాంక్ ఖాతాలో తమ కూతుర్ల పేరు మీద బంగారం తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్నారని, అట్టి మహిళలు సైతం రెండు లక్షల రుణమాఫీలో వర్తిస్తుందని బ్యాంకులో రుణమాఫీ అవుతుందని బంగారు తాకట్టు పెట్టి డబ్బులు తీసుకున్నారని బాల్కొండ ఎమ్మెల్యే దృష్టికి పలు మహిళలు తీసుకొచ్చారని, అలాంటి అమాయక మహిళ రైతులకు సైతం రెండు లక్షలు లోపు రుమాపిని క్రాప్ లో బంగారం లోన్ కల్పి మాఫీ చేసి, రైతులను ఆదుకోవాలని అన్నారు. ఇచ్చిన మాట మేరకు రెండు లక్షల రుణమాఫీ ప్రతి రైతు కుటుంబానికి అందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా రైతులతో ఆందోళనలు రైతు రుణమాఫీ అయ్యేవరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు, కార్యకర్తలు, రుణమాఫీ కానీ రైతులు,మహిళ రైతులు పాల్గొని మాట్లాడి తమ రైతు రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**అక్షర విజేత మోర్తాడు :** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాజేందర్ గౌడ్, రాజు సుదర్శన్ గౌడ్, శ్రీనివాస్ నాతో పాటు, మరో 50 మంది భీమ్గల్ మండల కేంద్రానికి చెందిన బి. ఆర్. ఎస్. పార్టీ నాయకులు రాజేశ్వర్, గంగాదాస్, లాల, పలువురు నాయకులు, కార్యకర్తలు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలకు, ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీ.ఎం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని చూసి, ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి తమ వంతు సహకారాలు అందించి అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోదిరే స్వామి, కుంట రమేష్, నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. భీంగల్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్, గంగదాస్, లాల ఈరోజు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారందరికీ ముత్యాల సునీల్ కుమార్ గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ లొ జరుగుతున్న ప్రజా పాలనకు ఆకర్షితులై ముత్యాల సునీల్ కుమార్ గారి నాయకత్వములో పని చేయడానికి కాంగ్రెస్ పార్టిలొ చేరుతున్నట్టు చేరినవారు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోదిరే స్వామి, కుంట రమేష్, నర్సయ్య కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు



పాల్గొన్నారు.

# వైద్యురాలీపై దాడి చేసిన నిందితులను ఉరితీయాలి

**అక్షర విజేత మహేశ్వరం**కలకత్తాలో మహిళా వైద్యురాలిపై జరిగిన దాడికి నిరసనగా నేడు మహేశ్వరం మండల కేంద్రంలో మహేశ్వరం ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రి సిబ్బంది, ఏకమై నిరసన తెలిపాను మహిళ వైద్యురాలపై దాడి చేసిన దుండగులను వెంటనే ఉరితీయాలని ర్యాలీ నిర్వహించారు, ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలపై ఆగని దాడులు వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకొని మళ్లీ ఇలాంటి సంఘటన జరగకుండా నిందితులను కఠినంగా శిక్షించాలి



# వైద్యురాలపై ఆత్యాచారం చేసి హత్య చేయడం దారుణం



**-హ్యూమానిటీ చైన్ ఫౌండేషన్, సయ్యద్ అంసార్ అలీ**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కొలకత్తాలోని ఆర్జీకర్ వైద్య కళాశాలలో వైద్యురాలపై ఆత్యాచారం చేసి హత్య చేయడం దారుణమని హ్యూమానిటీ చైన్ ఫౌండేషన్ సయ్యద్ అంసార్ అలీ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొలకతాకు చెందిన వైద్యురాలు డాక్టర్ మౌమితను గ్యాంగ్ రేప్ చేసి హత్య చేసిన దారుణ ఘటన తర్వాత డాక్టర్స్ యూనియన్ నిర్వహించిన భారీ నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విషాద సంఘటన దేశమంతటా ప్రకంపనలు రేపింది, జీవితాలను రక్షించడానికి అంకితం అయిన వారిని కూడా రక్షించలేని పరిస్థితులు ఏర్పడినందుకు ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. వైద్యులు సమాజానికి నాంది, రోగులను సంరక్షించే బాధ్యత తీసుకున్నవారు అయినప్పటికీ, ఇలాంటి క్రూరమైన, అమానవీయ చర్యల నుండి వారు సురక్షితంగా ఉండలేక పోతున్నారు. ఈ ఘటన కేవలం వ్యక్తిపై దాడి మాత్రమే కాదు, మనుష్యత్వాన్ని తినేస్తున్న లోపభూయిష్టమైన నైతిక అపసవ్యం యొక్క ప్రతిబింబమని అన్నారు. “మేము మా సోదరి, మా వీరుడి కోసం నిలబడుతున్నామని, కోలకతా ప్రభుత్వం, భారత ప్రభుత్వం ఈ నిందితులను న్యాయస్థానంలోకి తీసుకువచ్చే వరకు ఈ పోరాటం ఆగదన్నారు. ఇది కేవలం ఒక మహిళపై దాడి కాదు, ఇది మొత్తం మానవత్వంపై దాడి అని చెప్పారు. అతని మాటలు సభికులను ప్రేరేపించాయి. వీరందరూ డా. మౌమిత యొక్క జీవితం మరియు సేవలు వృధా కాకూడదని అన్నారు. ఈ నిరసన కేవలం న్యాయాన్ని సాధించడం కోసం మాత్రమే కాకుండా, సమాజంలో లోతైన ఆలోచనకు పిలుపు, ఇలాంటి దారుణమైన నేరాలకు పాల్పడే వారికి కఠినమైన శిక్షలు విధించాలి, న్యాయం చేయడం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో ఎవరైనా ఇలాంటి నేరాలు చేయడానికి భయపడేలా చర్యలు తీసుకోవాలి. ఈ పోరాటం కేవలం చట్టపరమైనదే కాదు, ఇది నైతిక పోరాటం కూడా, ఎందుకంటే ఇది మహిళలను తక్కువగా చూడడం, శిక్ష తప్పించడం, మరియు మహిళలపై హింసను సాధారణం చేయడాన్ని ఎదుర్కొనే ప్రయత్నమన్నారు. ప్రతిఒక్కరూ ఇలాంటి దుష్టత్వాలకు వ్యతిరేకంగా నిలబడడం ద్వారా మానవత్వాన్ని పునరుద్ధరించే బాధ్యతను కలిగి ఉన్నారని ఈ సమావేశం స్పష్టం చేసింది. ఈ సంఘటన మరింత కఠినమైన చట్టాలు, వేగవంతమైన విచారణలు మరియు సమాజానికి సేవ చేయడానికి అంకితం అయినవారికి బలమైన రక్షణ కల్పించే అవసరాన్ని ముందుకు తెచ్చింది. సమాజానికి బలంగా నిలిచే వైద్యులు అత్యంత రక్షణ పొందాలి, కానీ వారు ఇప్పటికీ ప్రమాదంలో ఉన్నారు. ఇతరుల కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసే వారు ప్రమాదంలో ఉన్నప్పుడు, అది మొత్తం వ్యవస్థ వైఫల్యానికి సంకేతం అని నిరసనకారులు గట్టిగా తెలిపారు. ఇలాంటి నేరాలు శిక్షించబడకుండా ఉంటే, అది ఒక ప్రమాదకరమైన ఉదాహరణను ఏర్పరుస్తుంది, న్యాయస్థానపు మూల సూత్రాలను తూర్పారబడుతుందన్నారు. ఈ నిరసన సమాజం మొత్తానికి ఒక శక్తివంతమైన పాఠమన్నారు. ఇలాంటి చర్యలు జరుగుతున్నప్పుడు మానవత్వం స్వయంగా ప్రమాదంలో ఉందని ఇది తెలియజేస్తుందన్నారు.



అక్షర విజేత

# పదోన్నతులు కల్పించినందున విద్యుత్ ఉద్యోగుల పాలాభిషేకం




అక్షర విజేత నర్సంపేటనర్సంపేట డివిజన్,ఐ న్ టీ యూ సి 327 యూనియన్ డివిజన్ ప్రెసిడెంట్ సలీం పాషా ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు మరియుఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మరియు ఐఎన్టీయూసీ 327 సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ లా చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగినది ఈ సందర్భంగా డివిజన్ ప్రెసిడెంట్ సలీం పాషా జిల్లా సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాజా బాబు మాట్లాడుతూ చాలా కాలంగా విద్యుత్ సంస్థలు ప్రమోషన్లు నిలిచిపోయి కార్మికులు ఇబ్బంది పడుతున్న తరుణంలో ఇనుగాల శ్రీధర్ చొరవ తీసుకొని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సంబంధిత విద్యుత్ సంస్థ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసిన తరుణంలో మొదటగా ప్రస్తుతం పని చేస్తున్న జేఎల్ఎం, లను, ఎ ల్ ఎం,లుగా ప్రమోషన్ ఇచ్చిన సందర్భంలో నర్సంపేట డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ముందు టపాసులు పేల్చి పాలాభిషేకం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అడిషనల్ సెక్రటరీ శ్రీనివాస్ డివిజన్ సెక్రెటరీ చుక్క రాజేందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ జైతురామ్ సీనియర్ అసిస్టెంట్ సోమన్న లైన్మెన్లు బానోతు రాజు ఎస్.కె సయ్యద్ హుస్సేన్ మరియు యూనియన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు

# రెబ్బెన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అక్రమలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

**జాతీయ రహదారి పై రాస్తా రోకో చేసిన రైతులు**

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- కొమురం భీం జిల్లా రెబ్బెన ప్యాక్స్ లో అక్రమలపై విచారణ జరిపి, బాద్యులపై చర్యలు తీసుకొని,తమకు న్యాయం చేయలని రైతులు జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు.రైతులకు వివిధ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు.రైతులు సహకార సంఘంలో పంట రుణాలు తీసుకోకపోయినా తీసుకొనట్లు రుణమాఫీ జాబితా విడుదల కావడంతో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వినిపిస్తూన్నాయి.జిల్లా సహకార సంఘం బ్యాంక్ అధికారులు నేడు సరైన విచారణ జరపలేదు అని రైతులు ఆరోపిస్తూ జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు.రైతులకు న్యాయం చేయాలని తాసిల్దార్ రామ్మోహన్ రావు గారికి వివిధ పార్టీ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సంజీవ్ జైస్వాల్ సీఈఓ సంతోష్ పై పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.మండల అధ్యక్షుడు రమేష్, మాజీ జడ్పీటిసి లు వేముర్ల సంతోష్,దుర్గం సోమయ్య,సీనియర్ నేత,గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మోడెం సుదర్శన్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవాజీ, జిల్లా నేత బొగే ఉపేందర్,మాజీ సర్పంచ్ సోమశేఖర్,, మోడెం చిరంజీవి గౌడ్,భాజపా నియోజక వర్గ నేత సొల్లు లక్ష్మి,జిల్లా నేత బాలకృష్ణ,గంటూమేర,రంగు శ్రీనివాస్ గౌడ్,మైనార్టీ అధ్యక్షుడు ఇమ్రోజ్,దుర్గం అన్నాజీ,సంతోష్,రత్నం ఆనంద్, బిజెపి నేత నవీన్ పాల్గొన్నారు

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

అక్షర విజేత నర్సంపేట నర్సంపేట లోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థిని విద్యార్థుల మధ్య సోదర భావం పెంపొందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని, తద్వారా భావి తరాలకు ఇది ఒక సందేశం అని తెలిపారు. ఈ వేడుకలలో విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టి తమ సోదర భావాన్ని చాటారు. పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పవన్ కుమార్, పాల్గొన్నారు.

# పోడు భూముల పంపిణీపై సమగ్ర వివరాలు అందించండి

**-రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ**

**-మంత్రి సీతక్కతో కలిసి ఎమ్మెల్యేలు, కలెక్టర్లతో వీసీ ద్వారా సమీక్ష**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : పోడు భూముల పంపిణీకి సంబంధించిన సమగ్ర వివరాలను అందించాలని రాష్ట్ర అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కతో కలిసి శనివారం మంత్రి కొండా సురేఖ ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆయా జిల్లాలలో ఇప్పటివరకు పోడు పట్టాల కోసం వచ్చిన క్లెయిములు ఎన్ని, వాటిలో ఎంతమందికి ఎన్ని ఎకరాల భూములకు పట్టాలు పంపిణీ చేశారు, ఇంకను ఎన్ని క్లెయిములు పెండింగ్ లో ఉన్నాయి, అందుకు గల కారణాలు ఏమిటి, పట్టాలు పొందిన వారికి భూమి హద్దులు చూపించారా తదితర వివరాలను ఒక్కో జిల్లా వారీగా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు రెండు విడతలుగా రాష్ట్రంలో పోడు పట్టాల పంపిణీ జరిగినప్పటికీ, ఇంకనూ పలుచోట్ల గిరిజనుల నుండి వినతులు వస్తున్నాయని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన కుటుంబాలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోడు భూములు, పట్టాల పంపిణీకి సంబంధించిన పూర్తి వివరాలను నిర్ణీత గడువులోపు పంపించాలని సూచించారు. వీటిపై ముఖ్యమంత్రితో చర్చించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. పోడు భూములకు సంబంధించి భవిష్యత్తులో మళ్ళీ ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అయితే, ఎక్కడ కూడా అటవీ భూముల ఆక్రమణ, చెట్ల నరికివేత జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. అడవుల నరికివేత వల్ల కలిగే నష్టాల గురించి అటవీ, సరిహద్దు ప్రాంతాల ప్రజలందరిలో అవగాహన పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కాగా, సిరికొండ మండలం రావుట్లలో అటవీ భూమిని కొంతమంది యథేచ్ఛగా చెట్లు నరికివేసి కబ్జాలకు పాల్పడుతున్నారని వీ.సీలో పాల్గొన్న సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మంత్రికి ఫిర్యాదు చేశారు. తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. దీనిపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పందిస్తూ, వెంటనే అదనపు కలెక్టర్ ను పంపించి క్షేత్రస్థాయి పరిశీలన జరిపిస్తామని, సమగ్ర వివరాలతో నివేదిక పంపిస్తామని, బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ, తన నియోజకవర్గంలోని 7 మండలాలలో పోడు భూముల సమస్య నెలకొని ఉందని, అర్హులైన వారికి న్యాయం చేయాలని మంత్రిని కోరారు. అదేవిధంగా మారుమూల గిరిజన తండాలు, అటవీ సరిహద్దు గ్రామాలకు రవాణా వసతిని మెరుగుపర్చేందుకు రోడ్లు నిర్మించాలని, తాగు నీటి వసతి ఇత్యాది సౌకర్యాలు కల్పించాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నాగూరావు, అటవీ శాఖ డివిజనల్ అధికారి భవానీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 20 నుండి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ

**-జనవరి 6న తుది ఓటరు జాబితా**

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : రాష్ట్రంలో 20 నుండి వచ్చే అక్టోబరు 18 వరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. అదనపు ఛీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ లోకేశ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి సీఈఓ శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ నెల 20 నుండి చేపట్టాల్సిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సూచనలు చేశారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి తిరుగుతూ, ఓటరు జాబితా ప్రకారంగా పరిశీలన చేయాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పు, అవసరమైన చోట వివరాల సవరణ చేయాల్సి ఉంటుందని సూచించారు. ఒకే చిరునామాపై ఎక్కువ మంది ఓటర్లు ఉన్నట్లయితే, మరింత నిశితంగా పరిశీలన చేయాలన్నారు. వచ్చే అక్టోబరు 29న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించడం జరుగుతుందని సీఈఓ తెలిపారు. వీటిపై సవరణలు, అభ్యంతరాలను నవంబరు 28 వరకు స్వీకరించాలని, వాటిని డిసెంబరు 24 లోపు పరిష్కరించాలని తెలిపారు. వచ్చే 2025 జనవరి 6వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని వెల్లడించారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఇంటింటి సర్వే చాలా ముఖ్యమని, ఈ.ఆర్.ఓ, ఎఈఆర్ఓ, సూపర్వైజర్ల పర్యవేక్షణలో బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటింటి సర్వే నిర్వహణపై నియోజక వర్గ స్థాయిలో మాస్టర్ ట్రైనర్స్ ద్వారా బీఎల్ఓ లకు అవగాహన తరగతులు ఏర్పాటు చేయాలని అన్నారు. బూత్ లెవల్ ఆఫీసర్ వద్ద ఎలక్టోరల్ జాబితా, పోలింగ్ స్టేషన్ మ్యాప్, విఐపి ఓటర్ల వివరాలు ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బూత్ లెవల్ ఆఫీసర్లు తమ ఉన్న బి.ఎల్.ఓ. యాప్ లో ఓటర్ల వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి, వారి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించాలన్నారు. ఓటు హక్కు నమోదు కోసం 18 సంవత్సరాలు నపూర్తి చేసుకుంటున్న యువత వివరాలను బూత్ లెవల్ అధికారుల ద్వారా ముందుగానే సేకరించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# నవాబులకు ఎదురు తిరిగిన యోధుడు సర్దార్ పాపన్న గౌడ్

**తెలంగాణ ఆత్మ గౌరవానికి, పౌరుషానికి మారు పేరు.సర్దార్ పాపన్న గౌడ్**

అక్షర విజేత మహేశ్వరం తెలంగాణ పట్టణ ఆర్థిక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి, మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రం, ఓరుగల్లు జిల్లా, జనగాం ప్రాంతంలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించి గొప్ప బహుజన నాయకుడుగా, అణగారిన, బడుగు బలహీనర్గాలకు కోసం పరితపించిన గొప్పనాయకుడుగా వెలుగొందారు.ఆనాడు ఇక్కడి ప్రజలను పీడిస్తున్న నవాబు రాజులకు వ్యతిరేకంగా నిలిచాడు. పేద ప్రజలను ఎన్నో అరాచకాలతో, పన్నుల మీద పన్నులు వేస్తూ పేదల రక్తాన్ని పీడిస్తున్న నవాబులకు ఎదురొడ్డి నిలబడి, ప్రజలను చైతన్య పరిచి, అందరినీ ఏకం చేసిన మహానుభావుడు.నవాబులకు అడ్డం తిరిగి యుద్ధం చేసి తన ప్రాణాలను లెక్క చేయకుండా వీరోచితంగా పోరాటం చేసిన గొప్ప యోధుడు సర్దార్ పాపన్న గౌడ్. సర్దార్ పాపన్న గౌడ్ యొక్క చరిత్రను లండన్ కేంబ్రిడ్జి యూనివర్సిటీ వారు ప్రచురించడం అనేది ఆయన చేసిన గొప్ప త్యాగానికి ప్రతీకగా నిలిచింది.ఇంతటి గొప్ప వ్యక్తి మన ప్రాంతంలో జన్మించడం, ఈ రోజు ఆయన జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రం మొత్తం జరుపుకోవడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ ప్రెసిడెంట్ శంకర్ యాదవ్, దయానంద స్వామి, కె.శ్రీధర్ గౌడ్, డి.ఆనంద్ గౌడ్, కె.బాల్ రాజ్ గౌడ్, నరేష్, యం.ప్రవీణ్, శ్రీకాంత్, స్వరూప, సుభాష్ గౌడ్, ధనరాజ్ గౌడ్, జె.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# కలకత్తా వైద్యురాలు డాక్టర్ మౌమితపై అత్యాచారం చేసిన నరహంతకుడు సంజయ్ రాయిని ఉరితీయాలి

**నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ.**

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :**-సఖిజాతీయమహిళామండలిఆధ్వర్యంలో పాత కలెక్టరేట్ నుండి జడ్పీ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు . కలకత్తాలో డాక్టర్ మౌమిత అర్ధరాత్రి 36 గంటల వరకు కష్టపడి డ్యూటీ చేసి నిద్రపోతున్న సమయంలో తెల్లవారుజామున మూడు గంటల సమయంలో సంజయ్ రాయ్ అనే దుర్మార్గుడు దారుణంగా రేప్ చేసి దయ కరుణ, జాలి లేకుండా ముక్క ముక్కలుగా చేసి దారుణంగా హింసించి చంపడాన్ని సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ చైర్మన్ నరాల సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు . దేశంలో నిర్భయ తరువాత దిశ తర్వాత అత్యంత దారుణమైన సంఘటన భారతదేశంలో జరగడం సభ్య సమాజాన్ని తలదించుకునే పరిస్థితిని తీసుకువచ్చిందని,ఇటు వంటి సంఘటనలకు పాల్పడిన వ్యక్తులను దుబాయిలో నడిరోడ్డులో ఏ విధంగా అయితే ఉరితీస్తారో ప్రజల ముందు ఆ విధంగా ఉరితీసి గుణపాఠం చెప్పాలని అటువంటి చట్టాలు తీసుకురావాలని సఖి




జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సఖి జాతీయ మహిళా మండలి సోదరీ మణులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

# పశ్చిమ బెంగాల్ ఘటనపై వైద్య ఉద్యోగుల నిరసన

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కతా ఆర్‌జి కర్ వైద్య కళాశాలలో వైద్య పీజీ విద్యార్థినీపై జరిగిన అత్యాచారం, హత్యపై జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి వెంటనే బాదిత కుటుంబాలకు న్యాయం చేకూర్చాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలకు వైద్యం అందిస్తూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులపై ఇలాంటి అత్యాకాండకు పాల్పడిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా శారీరక ఉన్మాదులపై ఉక్కు పాదం మోపే విధంగా చట్టాలు ఉండాలని అభిప్రాయపడ్డారు. బాదిత కుటుంబాలకి న్యాయం చేకూరే వరకు వైద్యులు, వైద్య ఉద్యోగుల సహకారం ఉంటుందని



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ, డాక్టర్ వెంకటేష్, సూపరిండెంట్స్ వినయ్, సూర్యనారాయణ, డిపిఓ విశాల, గంగామణి రేఖ, స్వప్న, అనురాధ, షాజహాన్, సుమ, చందన, లతా, పరానా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తనువు, మనస్సు ఆత్మను ఏకం చేసేదే యోగ

**-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** తనువు, మనస్సు ఆత్మను ఏకం చేసేదే యోగ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో తెలంగాణ యోగసన స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన 5వ జిల్లా స్థాయి యోగసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ 2024 ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యోగ అంటే తనువు, మనస్సును, ఆత్మను ఏకం చేసే ఒకే సాధనం యోగ అని,
యోగ అంటే వ్యాయామ సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం అని, ఇది హిందుత్వ అధ్యాత్మిక సాధనలలో ఒక భాగం అని ధ్యానయోగం ఆధ్యాత్మిక సాధనకు మానసిక ఆరోగ్యానికి చక్కగా తోడ్పడుతుందని, యోగ అనేది ఆనాడు దేవతల, మునుల, మహర్షుల కాలం నుండి మనం చూస్తున్నామని, పరమశివుని దగ్గర నుండి మొదలు పెడితే స్వామి వివేకానంద, బుద్ధుడు,మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రామ్ దేవ్ బాబా లాంటి మహానుభావులు యోగ యొక్క ప్రాముఖ్యతను ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం జరిగిందని,బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక జూన్ 21యోగ దేను ఇంటర్నేషనల్ యోగ డేగా జరుపుకునే విదంగా 177 దేశాలు ఐక్యరాజ్య సమితిలో అంగీకారం తెలపడం జరిగిందని ఆయన అన్నారు. యోగను మన జీవనశైలిలో ఒక బాగాంగా మార్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన పిల్లలకు కూడా చిన్నప్పటినుండే యోగ, స్పోర్ట్స్ నేర్పించడం వల్ల వారు మానసికంగా, శారీరకంగా దృడంగా, ఉల్లాసంగా, ఆరోగ్యావంతమైన జీవనాన్ని గడిపే ఆస్కారం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి అధికారంలోకి వచ్చాక యువత చెడు మార్గాలకు వ్యాసనాలకు బానిసలుగా అవుతున్నారని, నరేంద్ర మోదీ ఖేలో ఇండియా, నెహ్రు యువకేంద్రాల ధ్వరా, స్పోర్ట్స్ విభాగల ధ్వరా, వివిధ స్వచ్ఛంద యోగ సెంటర్ల ద్వారా యోగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ఉచిత యోగ సెంటర్లను, క్రీడాలను కేంద్రప్రభుత్వం ప్రోత్సాహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రతిభవంతులైన యోగ విజేతలకు ప్రతిభ పురస్కారాలు, మెడల్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బస్వా లక్ష్మి నర్సయ్య బీజేపీ,యోగ మాస్టర్ రామ్ చందర్, రామ్ రెడ్డి, బాల శేఖర్, సంగీత, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.




# హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

**సిపిఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ**

**ఖమ్మం :**
కోల్కత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ వైద్యురాలిని సభ్య సమాజం తలదించుకునే రీతిలో అత్యంత క్రూరంగా హత్య చేసిన నిందితులను కఠినంగా



శిక్షించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. జూనియర్ వైద్యురాలి హంతకులను కఠినంగా శిక్షించాలని -డిమాండ్ చేస్తూ శనివారం సాయంత్రం మయూరిసెంటర్లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జితేందర్రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో వైద్యుల పై ముఖ్యంగా మహిళా వైద్యులపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని తక్షణం చర్యలు తీసుకోవడంలో పాలక వర్గాలు విఫలం అవుతున్నాయన్నారు. వరుస దాడులను- దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక భద్రతను అన్ని ఆసుపత్రులలో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కోల్కత్తా -వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని భవిష్యత్తులో మహిళలపై అత్యాచారానికి పాల్పడేందుకు జంకే రీతిలో శిక్షలు అమలు చేయాలన్నారు. ఫాస్ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మి నారాయణ, -ఏనుగు గాంధీ, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, యానాలి సాంబశివారెడ్డి, బోడా వీరన్న, తాటి నిర్మల, నూనెశశిధర్, జ్వాలా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కి వివాహ ఆహ్వానం

**గద్వాల్** ప్రెసిడెంట్,చేనేత సహాకార సంఘం,అయిజ గడిగె సిద్ధిరామప్ప కర్నూల్ లోని ఈ నెల 22 తారీఖున జరిగే గడిగె సిద్ధిరామప్ప కుమార్తె వివాహ వేడుకకు హాజరు కావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి,నాగేశ్వర్ రెడ్డి,పుల్లూరు రఘురెడ్డి,తిమ్మారెడ్డి,తదితరులు ఉన్నారు

# బాధితుడి ఇంటిపై గ్యాంగ్ దాడి

**-శుక్రవారం అర్ధరాత్రి జునేర్ ఇంటిపై గ్యాంగ్ దాడి**

**-ప్రాణాలతో భయపడ్డమంటున్నజునేద్ కుటుంబ సభ్యులు**

**-దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యుల డిమాండ్**

**-గ్యాంగ్ పై చర్యలకు పోలీసుల వెనుకడుగు**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : గత మూడు రోజుల క్రితం స్వాతంత్ర్య దినోత్సవం నాడు పాతకక్షలతో యువకుడిపై ఓ గ్యాంగ్ దాడికి తెగబడిన రెండవ రోజే శుక్రవారం అర్ధరాత్రి బాధితుడి ఇంటిపైకి వెళ్లి దాడికి పాల్పడ్డారు. దీంతో ఈ సంఘటన నగరంలో కలకలం రేపుతుంది. ఈ నెల 15న నగరంలోని హైమద్ పూర కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని కొందరు యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆటోనగర్ కు చెందిన మొహమ్మద్ జునేద్ అనే యువకుడిపై కొందరు యువకులు దుర్భాషలాడుతూ కర్రలతో దాడులకు తెగబడిన విషయం తెల్సిందే. దీంతో ఆ యువకుడు తీవ్ర గాయాలతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. తనపై దాడి చేసిన వారిపై నగరంలోని ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో ఆగ్రహించిన సదరు గ్యాంగ్ శనివారం అర్ధరాత్రి జునేద్ ఇంటికి గ్యాంగ్ సభ్యులు ఓ స్విఫ్ట్ కారులో వచ్చి దాడికి పాల్పడ్డారు. తనపైనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తావా అంటూ బూతులు తిడుతూ, ఇంటి తలుపులకు రాళ్ళతో కొట్టినట్లు బాధితుడు జునైద్ పోలీసులకు శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. అహ్మద్ ఖాన్, అమన్ మిర్జా, అజ్మత్ ఖాన్, సుమేర్ అతని స్నేహితులతో కలిసి తన ఇంటిపైకి వచ్చి తన కుటుంబ సభ్యులను బెదిరించినట్లు తెలిపారు. తనకు వారితో ప్రాణహాని ఉందని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు జునైద్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే పోలీసులు మాత్రం సదరు గ్యాంగ్ పై చర్యలకు వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో ఇలాగే గ్యాంగ్ లు ఏర్పాటై అక్రమ దందాలకు తెర లేపారు. వారిలో తేడాలు వచ్చి కొందరు హత్యకు గురయ్యారు. దీంతో పోలీసులు వారిపై కఠినంగా వ్యవహరించారు. నగరంలో అర్ధరాత్రులు పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేసి ఎక్కడ గ్యాంగ్ లు తిరగకుండా చేశారు. అయితే మళ్లీ నగర శివారు ప్రాంతాల్లో కొందరు యువకులు గ్యాంగ్ లు గా ఏర్పడి దాడులకు తెరలేపుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసినా మళ్లీ ఇంటిపై దాడులకు పాల్పడటం పట్ల స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వారిపై పోలీసులు కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.